



దేశ వ్యాప్త సమ్మె వాయిదా



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 20వ తేదీ జరగాల్సిన దేశవ్యాప్త సమ్మె దేశంలో నెలకొన్న ఉద్రిక్తల పరిస్థితి కారణంగా వాయిదా వేయడమైనది జులై 9వ తేదీన సమ్మె జరుగుతుందని సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు శ్రామిక నగర్ ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ మన్సూర్ భవన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఎఫ్సీలు ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వరాదని గతంలో మాదిరిగా ఆర్టీవో ఆఫీస్ లోనే ఎఫ్సీలు ప్రభుత్వం నిర్వహించాలని సెన్సార్ పద్ధతిని రద్దు చేయాలని జీవో నెంబర్ 21 కారణంగా ఆర్టిఓ రంగంలో అన్ని ఫీజులు కూడా విపరీతంగా పెరిగిపోయినాయి కావున జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే సురేష్ మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ అధిక వడ్డీలు కారణంగా ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ప్రభుత్వమే ఆటో కార్మికులకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ముమ్మరంగా “ బీట్ ద హీట్”



మాట్లాడుతున్న కలెక్టర్ ఒ.ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ మూడో శనివారం నిర్వహిస్తున్న బీట్ ద హీట్ కార్యక్రమంపై ప్రజలకు ముమ్మరంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ ఆనంద్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ వారం బీట్ ద హీట్ థీమ్‌తో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మేరకు అన్నిశాఖల అధికారులు వేసవిలో ప్రజలకు ఉపశమనం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, ఎండ వేడిమి నుంచి సురక్షితంగా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలోని కార్పొరేషన్, మున్సిపాలిటీ ల పరిధిలో ఖాళీగా వున్న స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ,6 నెలలపాటు సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రైల్వేగేట్ల వద్ద షేడ్స్ ఏర్పాటుచేస్తున్నట్లు, నగర కమిషనర్ నందన్ కలెక్టర్‌కు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేలా మెప్మా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలని మెప్మా పిడికి సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడినవారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని డిఎంఅండ్‌హెచ్ఓకు సూచించారు. ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదనానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అన్ని పంచాయతీలలో పక్షులు, పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధసంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

కాలేజీ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-లింగసముద్రం: మండలంలోని చిన్నపవని వద్ద ఉన్న ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ కాలేజీ నిర్మాణాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలేజీ నిర్మాణం గురించి ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ అధికారులు వివరించారు. కాలేజీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈమె వెంట తహశీల్దార్ శ్రీనివాసరావు, విఆర్ఒ కిషోర్, సర్వేయర్లు గోపిరెడ్డి, సాయి, తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: జూన్ 5,6 వ తేదీలలో విజయవాడలో ఏపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరుగ బోవు మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభల గోడపత్రి కలను శుక్రవారం ఏపిజిఈఏ జిల్లా కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రమణారెడ్డి జిల్లా అధ్యక్షులు బి సుధాకర రెడ్డి లు ఆవిష్కరిం చారు. ఈ మహాసభలకు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విశిష్ట అతిధులుగా హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ చింగీషా, సిటీ అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్, ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి ‘కింజారపు’ను కలిసిన ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు: అనంతపురం లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ నివాసంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుని సహచర శాసనసభ్యులతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకేను అందజేశారు.

వేదనకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం



మాట్లాడుతున్న వికలాంగ ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-నెల్లూరు

వికలాంగుల చట్టం - 2016 అమలు చేయకుండా ఉపాధ్యాయుల బదిలీల చట్టం- 2025 తీసుకురావడం వికలాంగుల ఉపాధ్యాయులకు మానసిక మనోవేదన గురి చేయడమే కాకుండా కంటిమీద కునుకు లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని జిల్లా శారీరక వికలాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పి. నరసింహులు అన్నారు. శుక్రవారం నగరంలోని జెడ్పి హైస్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల చట్టం - 2016 ప్రకారం అన్ని కేటగిరీలలో 40శాతంను బెంచ్ మార్కుగా నిర్ణయించి ప్రిఫరెన్షియల్ కేటగిరీలో ఉన్న ఉపాధ్యాయులను పర్సంటేజ్ ప్రకారం ఆప్షన్స్ పెట్టుకునే సందర్భంలో 40, 50 శాతం అనే ఆంక్షలు పెట్టడం వికలాంగ ఉపాధ్యాయులైన మమ్మల్ని కించపరచడమే అన్నారు. కూటమి ప్రభుత్వం తమపై చిన్నచూపు చూడడం.. మనోవేదనకు గురి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. తోటి సకలాంగ ఉపాధ్యాయులతో పోటీపడి పిల్లలకు విద్యను అందించడంలో మేము ఏమాత్రం తీసుపోమన్నారు. బదిలీలకు సంబంధించి హైకోర్టులో కేసు ఉన్నందువల్ల కోర్టు తుది తీర్పుకు లోబడి ఉపాధ్యాయులు బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. ఆప్షన్స్ పెట్టుకునే క్రమంలో ప్రతి పాఠశాలలోని ప్రతి ఖాళీలో ఉన్న ప్రతి పోస్టును ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం దివ్యాంగ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు. అలా అవకాశం కల్పించని పక్షంలో ప్రిఫరెన్షియల్ కేటగిరి అనే అవకాశం మాకు కల్పించి వృథా అవుతుంది కావున 40శాతం బెంచ్ మార్కుతో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి అన్ని ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలా లేని పక్షంలో ప్రిఫరెన్షియల్ క్యాటగిరికీ అర్థమే లేదు. సోదర మాతృ సంఘాలు కూడా ఈ విషయంలో మా మనోవేధన అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. నాగమణి వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచలయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ రియాజ్ ట్రెజర్ ఏ. హరిబ , అదనపు కార్యదర్శి మృదులా, మురళి తదితరులు పాల్గొన్నారు

డెంగీ నివారణకు అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం నుంచి సంతపేట గుప్తాపార్కు వరకు జాతీయ డెంగీ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరం మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ డెంగీ వ్యాధి ఏడీస్ ఈజిప్టాయ్ అనే ఆడదోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. కంటి నొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, కండ్లు ఎర్రబారటం, కండరాల నొప్పులు, జుట్టు ఊడిపోవడం, చర్మంపై గుండ్రటి ఎర్రటి మచ్చలు, వాంతులతో కూడిన తీవ్రమైన జ్వరం లక్షణాలు కలిగి ఉంటుందన్నారు. పగటిపూట కుట్టే ఈ దోమద్వారా 7 నుండి 10రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయని, వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో సంప్రదించి పరీక్షలు చేయించుకుని, తగిన చికిత్స సకాలంలో తీసుకుంటే ఈ వ్యాధినయమవుతుందని తెలియజేశారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ డెంగీ నివారణ కొరకు నియంత్రణ కొరకు , నిర్మూలన నిబద్ధతతో పనిచేస్తుందని, దానికి ప్రజల సహకారం పూర్తిగా అందించాలని, నివారణే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా నియంత్రణ అధికారిణి ఇ.హుస్సేనమ్మ మాట్లాడుతూ డెంగీ నివారణకు చెక్, క్లీన్, కవర్ అనే మూడు పద్ధతులను పాటించాలని, అవి ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూడాలని, అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయించడం ద్వారా తొలగించాలని,.నీరు నిల్వఉండే తొట్టెలు, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచాలని, ఈ మూడు పద్ధతులను తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండాపుట్టకుండా చూసుకోవాలని, వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే తగిన చికిత్స తీసుకోవాలి అని ఆమె తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి ఈ. నాగార్జునరావు ఇంటి పరిసరాలలో దోమలు, లార్వాలు పెరిగే ప్రదేశాలు, వాటి నిర్మూలన విధానాన్ని ప్రదర్శన ద్వారా ఆశాలకు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ షేక్ ఖాదర్ వలీ, డెమో కె.కనకరత్నం, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వి.నాగార్జున రావు, జిల్లా పి.ఎం.పి అధ్యక్ష,కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, పియంపి సభ్యులు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీస్ సిబ్బంది, ఫైలేరియా కార్యాలయ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఖాళీ స్థలాలను గుర్తించాలని, వాటి యజమానులకు నోటీసులను జారీ చేసి, పన్నులను వసూలు చేయాల్సిందిగా కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9 వ డివిజన్ నజీర్ తోట, కుసుమ హరిజనవాడ, ఎఫ్.సి.ఐ కాలనీ తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను కమిషనర్ పర్యవేక్షించారు. మేజర్, మెయిన్ డ్రెయిన్ కాలువల సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అన్ని డివిజన్లలో చేపడుతున్నామన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలోని భవనాలను కమిషనర్ కొలతలు వేయించి, అసెస్మెంట్, ఇంటి పన్ను డిమాండ్ లను తనిఖీ చేశారు. తనిఖీలలో భవన నిర్మాణ కొలతలకు, ఇంటి పన్ను డిమాండ్ కు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండటంతో సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ

ప్రజాశక్తి-నెల్లూరు: ఎన్నికల సంఘం సూచనల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలో ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగిన చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. నూతన ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ స్థాయి కళాశాలల్లో ఓటరుగా అర్హులైన విద్యార్థులందరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్ఆర్-2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామన్నారు. పోలింగ్ స్టేషన్లలో 800 నుండి 1200 మంది ఓటర్లు ఉండేలా, ప్రతి ఓటరు వారి నివాసానికి 2 కి.మీ.లోపు ఉండేలా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబడతాయని ఈ.ఆర్.ఓ వివరించారు. ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో ఉండేలా చూడాలని, గత ఎన్నికలలో చట్టాల ఉల్లంఘనకు పాల్పడిన వారికి పార్టీల బూత్ ఇన్చార్జిలుగా లేదా ఇతర సిబ్బందిగా అవకాశము కల్పించకుండా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. నియోజకవర్గంలో రాజకీయాల ద్వారా నియమించబడిన బి.ఎల్.ఎలు తమ సంబంధిత బి.ఎల్.ఓలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత పోలింగ్ స్టేషన్‌ల జాబితాలలో సహాయం అందించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని బీ.ఎల్.వోలందరికీ శిక్షణా సమావేశాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, 117- నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ షఫీ మాలిక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ రావు, నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ పద్మావతి, చక్రపాణి పాల్గొన్నారు.

జోరుగా మామిడి పండ్ల అమ్మకాలు..

ప్రజాశక్తి-కందుకూరు: అసలు సిసలు మామిడి పండ్లు ఇప్పుడిప్పుడే మార్కెట్ కు వస్తున్నాయి. అక్కడక్కడ కొన్ని తోటల్లో పాకానికి వచ్చిన కొన్ని మామిడి చెట్ల మీదనే పండి నేలరాలుతున్నాయి. అలా చెట్ల మీదనే పండిన మామిడి ఉలవపాడు మండలం లోని జాతీయ రహదారికి రెండువైపులా ఉన్న చిల్లర దుకాణాలతో పాటు కందుకూరు వంటి పట్టణాల్లో మార్కెట్ కి వస్తున్నాయి. ఉలవపాడు మండలంలోని జాతీయ రహదారి ఇరువైపులా గత జనవరి నుంచే కొందరు చిల్లర వ్యాపారులు మామిడి పండ్లు విక్రయిస్తున్నారు. అవేమీ సహజంగా పండిన కాయలు కాదు. పక్వానికి వచ్చిన కాయలు అంతకన్నా కాదు. సాధారణంగా ఏప్రిల్ రెండో వారం తర్వాత పక్కవానికి వచ్చిన మామిళ్ళు చెట్ల మీదనే పండిన పండ్లు చిల్లర మార్కెట్ కు వస్తాయి. కానీ ఈసారి మామిడి తోటల్లో పూతలు ఆలస్యంగా రావడం వల్ల కందుకూరి నియోజకవర్గంలోని మామిడి తోటలో కాయలు ఏప్రిల్ లో పక్కవ్వానిక రాలేదు. ఇప్పుడిప్పుడే తోటల్లో మామిడికాయలు పక్కవ్వానికి వస్తున్నాయి. ఉలవపాడు మండలంలోని చాగోల్లు, చాకిచెర్ల, కృష్ణాపురంలో గుడ్లూరు మండలంలోని అగ్రహారం ,పాజెర్ల, మోచర్ల వంటి గ్రామాల్లోనూ కొన్ని తోటల్లో మాత్రమే కాయలు పక్కవ్వానికి వస్తున్నాయి. అయినా జాతీయ రహదారికి రెండువైపులా మామిడి పళ్ళను విక్రయించే చిల్లర దుకాణ దారులు గత జనవరి నుంచి కర్నూలు వంటి జిల్లాల నుంచి మామిడి కాయలు తెచ్చి విక్రయిస్తున్నారు. అవి కూడా పక్కవాన్ని వచ్చినవి కాదు. కేవలం 60 శాతం తయారైన మామిడి కాయలను కర్నూలు జిల్లా నుంచి తెచ్చి రసాయనాలతో పండించి ఇక్కడ విక్రయిస్తున్నారు. మరో వారం రోజులు ఆగితే కందుకూరు మార్కెట్ తో పాటు అన్ని చిల్లర దుకాణా ల్లోనూ సహజమైన మామిడి పండ్లు విస్తారంగా లభించే అవకాశం ఉంది.



మాజీ ఎంఎల్ఎ బుర్రా ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-కందుకూరు: పాలెటి గంగమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ పాలెటి గంగమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా శుక్రవారం గంగమ్మ తల్లిని, కాటంరాజు ను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆ గంగమ్మ తల్లి, కాటంరాజు దివ్య ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలన్నారు.

బాలికల వికాసంపై అవగాహన



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ కామేశ్వరి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: గుడ్లూరు మండలం, తెట్టు సెక్టార్ లోని మోచర్ల గ్రామం అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికల వికాసం రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ వేగంగా పెరిగే కౌమార దశలో ఉన్న వారికి ఐరన్ లోపంతో కలిగే అనీమియా అతి సాధారణమన్నారు. రక్తహీనత లక్షణాలు అలసిపోవడం. బలహీనంగా ఉండటం. పొడి బారిన చర్మం. మైకం గా ఉండటం. వంటి లక్షణాలు కనపడినప్పుడు. సాధారణ రక్త పరీక్షల ద్వారా తెలుసుకోవాలన్నారు. ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు మాంసం. గుడ్డు. ఆకుకూరలు. సిట్రస్ పండ్లు. తీసుకోవాలని. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పి.ప్రశాంతి. అంగన్వాడీ కార్యకర్తలు. కిశోర బాలికలు పాల్గొన్నారు.

నేడు వడ్డెర సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : నేడు నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా మహాసభ జరుగుతున్నట్లు రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేడు ఏ.పి.వడ్డెర వృతి_దారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుంజి దయాకర్ మాట్లాడుతూ వడ్డెర్ల పై వడ్డెర మహిళల పై చిన్నారులపై అత్యాచారాలు లైంగిక వేధింపులు దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని, వాటిని అరికట్టడానికి ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొచ్చి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తి రీత్యా మరణించిన వారికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియో ప్రభుత్వం ఇవ్వాలని, వృత్తులలో నైపుణ్యత పెంచేదానికి ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. చదువుకున్న యువతీ యువకులకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఉన్నత చదువులు చదువుకోడానికి అవకాశం కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతీ యువకులకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం కంకర్ క్వారీలపై ,గ్రావెల్ గుట్టలపై , ఇసుక, మైనింగ్ గనుల పై వడ్డెరలకు హక్కు కల్పిస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు ఎన్నికల సభలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ కు 1000 కోట్లు నిధులు విడుదల చేసి ప్రకటించి తద్వారా వడ్డెర్లకు వడ్డెర వత్తిదారులకు సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరు కెవి 33 విద్యుత్ కేంద్రం పరిధిలో ఎనిమిది గంటల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. శుక్రవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకలాపాలు స్తంభించి పోయాయి. గుడ్లూరు లో శుక్రవారం ఉదయం గంటపాటు వర్షం పడడంతో విద్యుత్ కేంద్రంలో సాంకేతిక లోపం వలన సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విద్యుత్తు పునరుద్ధరించారు.



వివాహ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి

వధూవరులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-కందుకూరు

అనంతపురం ఇంద్రప్రస్థ జిఎంఆర్ కాంపౌండ్‌లో కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె శ్రీ చరిత, రాహుల్ ఆదిత్యల వివాహ కార్యక్రమానికి సహచర శాసనసభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ విద్య నిర్వీర్యం

ప్రజాశక్తి -నెల్లూరు

:ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలు మానుకోవాలని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణల పేరుతో విద్యావ్యవస్థలో తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు పేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వ విద్యను దూరం చేసే విధంగా ఉండకూడదు ప్రస్తుతం పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిఓ నెంబర్ 117 కు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో 19,20, 21ల ద్వారా ఉపాధ్యాయుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు ఉందని, ప్రభుత్వం వెంటనే జిఓ నెంబర్ 19,20, 21లను విరమించుకోవాలని, , ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా సెక్షన్ కు 53 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధనను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

తెలుగు హిందీ ఉర్దూ భాషా పండితులు లేని చోట స్కూల్ అసిస్టెంట్ తెలుగు హిందీ ఉర్దూ పోస్టులను కామన్ సీనియార్టీ ప్రకారం ఎస్ జి టి ఉపాధ్యాయులచే భర్తీ చేయాలన్నారు. ఉర్దూ బోధించే పాఠశాలల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపించడాన్ని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎల్జిటీ తెలుగు పోస్టులను యధావిధిగా కేటాయించాలని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో జరుగుతోన్న అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై, చర్యలు తీసుకోవాలని వైసిపి ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఎంఎల్సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరుగ మురళి, వెంకటగిరి నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, కలెక్టరేట్‌లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. సైదాపురంలో అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలు, నెల్లూరు సిటీ పరిధిలో నిబంధనలను విరుద్ధంగా యధేచ్ఛగా సాగుతున్న ఇసుక తరలింపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై.. చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని.. కలెక్టర్ హామీ ఇచ్చారు. సైదాపురంలో అక్రమ మైనింగ్, కలువాయి లో పక్క రాష్ట్రాలకు అక్రమంగా ఇసుకను తరలించడంపై కలెక్టర్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. నాయకులు మాట్లాడుతూ చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. బినామీ పేర్లతో అవినీతి పనులు చేస్తే.. ఎప్పటికైనా వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారు ఎంత పెద్ద వారైనా.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని.. వారు ఖచ్చితంగా చర్యలు తీసుకొని విచారణ జరిపిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అక్రమాలే మళ్లీ చోటు చేసుకుంటే.. కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ఇసుక, క్వార్జ్, సిలికా, మైనింగ్ ను టిడిపి నేతలు యధేచ్ఛగా దోచుకోవడమే పరమావధిగా మారిందన్నారు. అక్రమ మెనింగ్ నియంత్రించేందుకు ఎవరు ప్రయత్నించినా .. రౌడీలను, గుండాలను, గంజాయి బ్యాచ్‌ను ఇసుక రీచుల్లో మోహరించి..ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల ఇల్లు, వారి ఆస్తులు ధ్వంసం చేయడంలో చూపించే.. ఆసక్తి.. అధికారులు ప్రజలకు సేవ చేయడంలో చూపించడం లేదన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు



మాట్లాడుతున్న ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక వెంకటరెడ్డి నగర్, 4వ వీధిలో సత్తెనపల్లి ఓబులరాజుకి చెందిన ఇంటిలోని రెండవ ఫ్లోర్ లో అద్దెకు ఉంటున్న గొల్లపల్లి చిన్నయ్య ఏ చిన్న ఏ ఇస్సాక్ (57) ఈ నెల 6వ తేదిన హత్యగావిం చబడ్డాడు. ఈ హత్యకు పాల్పడిన నిందితుడు మర్రిపాడు మండలం, తిమ్మాయపాళెం గ్రామానికి చెందిన సరస్వతి వెంకటేశ్వర్లు, తండ్రి గోవింద రాజు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌పి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ హత్యకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులు, దారుణంగా మృతుని ముఖంపై బలమైన ఆయుధంతో దాడి చేసి, దిండుతో ముఖంపై బలంగా అదిమి ఉపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి ఆధారాలులేక పోయినప్పటి ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఒక సవాలుగా తీసుకొని, అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సౌజన్య సూచనలతో, నగర డిఎస్‌పి సింధు ప్రియ పర్యవేక్షణలో, వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ ఇన్స్పెక్టర్ రోశయ్య సిబ్బంది కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, కేసును చాకచక్యంగా ఛేదించారు. హత్యకు సంబంధించిన కారణాలను మీడియా ముందుంచారు. మృతుడు ప్రభుత్వ ఉద్యోగస్తులకు లోన్లు ఇప్పిస్తూ, ఫైనాన్స్ వ్యాపారం చేసేవారన్నారు. కేసు దర్యాప్తులో విశేష ప్రతిభ కనపరచి, కేసును త్వరిత గతిన ఛేదించిన దర్యాప్తు అధికారి వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ రోశయ్య సిబ్బందిని ఎస్‌పి అభినందించి రివార్డులు అందజేశారు.

రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు:

అధిక రక్తపోటును అదుపులో ఉంచుకుంటే గుండె సమస్యలతో పాటూ అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని నెల్లూరు మెడికవర్ ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రవీంధ్ర రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెడికవర్ హాస్పిటల్ లో అధిక రక్తపోటుపై అవగాహన సదస్సును నిర్వహించారు. హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రవీంధ్ర రెడ్డి మాట్లాడారు. నేటి ఆధునిక ప్రపంచంలో జీవనశైలి పూర్తిగా మారిపోయిందని దాని ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వెలుగుచూస్తున్నాయని అన్నారు. అందులో ఒకటి రక్తపోటు అని పేర్కొన్నారు..ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడు, నెల్లూరు, కర్నూలు వంటి నగరాల్లో పురుష మధ్య వయస్కులు అధికంగా రక్తపోటు బారిన పడుతున్నారని, వీరంతా అధికంగా ఉప్పు కలిగిన ఇంటి ఆహారం ద్వారానే రక్తపోటుకు గురౌతున్నట్లు తాము గుర్తించినట్లు డాక్టర్ రవీంధ్ర రెడ్డి వెల్లడించారు.



డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ ఈ హుస్సేనమ్మ, మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పి.అనూష కుమారి, డాక్టర్ అబ్దుల్ రజాక్ ఆదేశాల ప్రకారం ఆత్మకూరు సబ్ యూనిట్ ఆఫీసర్ షేక్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో మహిమలూరు గ్రామంలో శుక్రవారం జాతీయ డెంగీ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఫైలేరియా లాంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమతెరల వాడకం, డ్రైడే - డ్రైడే గురించి అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ యస్ బీ శైలజ, హెల్త్ సూపర్‌వైజర్ షేక్ సైదా, ఏఎన్ఎం విజయకుమారి హెల్త్ అసిస్టెంట్ పి.ఆనంద్, ఎస్ నాగేంద్ర, ఆశా కార్యకర్తలు కె భాగ్యమ్మ, ఎన్ మల్లీశ్వరి, ఎన్ సుజాతలు, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు మంచి సేవలు అందించాలి

- సిఎండి కె.సంతోష రావు, డైరెక్టర్ కె.గురవయ్య

ప్రజాశక్తి-నెల్లూరు : వినియోగదారులందరికూ మంచి సేవలు అందించాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన వెంటనే పనులు చేపట్టాలని, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు,నూతన టెక్నికల్ డైరెక్టర్ కె.గురవయ్య జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం విద్యుత్ భవన్‌లో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎట్టి పరిస్థితుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ను అందించాలని ఆదేశించారు. అప్రకటిత కరెంటు కోతలు ఎక్కడ లేవని తెలియజేశారు. అభివృద్ధి పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా ఆటంకం కలిగితే స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వినియోగదారులకు సత్వర సేవలందించడంపై క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ కె.గురవయ్య, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, నోడల్ ఆఫీసర్ బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, రమేష్, చౌదరి, శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, పరంధామయ్య, బెస్ట్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, కార్పొరేట్ ఆఫీస్ అధికారి వేణుగోపాల్, అకౌంట్స్ ఆఫీసర్ వనిత, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సొసైటీల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రాథమిక సహకార సొసైటీలు కేవలం రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా రైతులు పండించిన ధాన్యాలను కొనుగోలు చేసి వారికి నష్టాలు రాకుండా అందించడంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని పెట్రోల్ బంక్ ప్రాంతంలో పడుగుపాడు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు జిల్లా కలెక్టర్ సూచనలతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇనమడుగు గ్రామంలో పెట్రోల్ బంక్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సహకార సొసైటీల్లో మూడవ శనివారం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఇదివరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వేసవి తాపం తగ్గించేందుకు అవసరమైన చర్యలు కూడా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొసైటీలో ప్రస్తుతం కేవలం రైతులకు ఇవ్వడమే కాకుండా పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, జనరిక్ ఔషధ షాపులను ఏర్పాటు చేసేలా దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, డీలర్ తిరుపాలరెడ్డి, ఎస్పీఎల్వో సుభాషిణి, సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ కె. సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో కె. గోవర్ధన్ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, వేగూరు సుబ్బానాయుడు, చింతలపూడి వెంకటయ్య, సూపర్‌వైజర్ బాబు, సొసైటీ ఉద్యోగులు ఉన్నారు.

'బీట్ ద హీట్'ను విజయవంతం చేయండి..

ప్రజాశక్తి - ఉదయగిరి : మే నుండి చేపట్టే బీట్ ద హీట్ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపిడిఒ కరీముల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒక అంశం మీద ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ నెల బీట్ ద హీట్ అనే అంశం మీద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండ వేడి తీవ్రతను బట్టి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎండాకాలం ఎలాంటి ఆరోగ్యపరమైన సూత్రాలు పాటించాలి.. వడదెబ్బ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. అనే అంశాలపై ర్యాలీలు, హెల్త్ క్యాంపులు అలాగే అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కావునా మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచ్ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో జరిగే ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు సచివాలయ సిబ్బంది గ్రామస్థాయి అధికారులు గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సింధూర్ విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల కేంద్రంలోని బంగ్లా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు మన దేశం కరువు పడేలా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతమైనందుకు అందులో అమరులైన జవానులకు జోహార్లు అర్పిస్తూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు జోహార్లు తెలుపుతూ భారత్ మాతాకీ జై అంటూ భారీ ర్యాలీ కొనసాగించారు. ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు మహిళలు అందరు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ సింధూర్ విజేత ర్యాలీ గురించి అందరికీ వివరించారు. కొంతమంది మాజీ జవాన్ కూడా దేశం కోసం అర్పించే వేరే ఇవాళ గురించి వివరించారు. అనంతరం మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

'మనమిత్ర' సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర ప్రభుత్వం పౌర సహాయ సేవా కార్యక్రమాల్లో భాగంగా అవసరమైన వివిధ పౌర సేవలకు సులభంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు గానూ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని గ్రామ సచివాలయ పరిధిలోని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ డిస్ప్లే బోర్డులను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని సచివాలయాల కార్యదర్శులు ఉన్నారు.

సరస్వతి పూజ

ప్రజాశక్తి-సంగం : సంగంలోని భువనేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంసెట్ కోచింగ్ సెంటర్‌లో కరస్పాండెంట్ కాకు మధన్ కుమార్ యాదవ్ సరస్వతీ దేవి పూజా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ పాల్గొని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఎంసెట్ పరీక్షలు, ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి ఎంసెట్ పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకు పొందాలని సూచించారు. ఎంసెట్‌లో ర్యాంకులు రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ఇంకా మరెన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శివకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పెళ్ళూరు సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : కిశోర బాలికలు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండాతప్పనిసరిగా అవసరమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని అట్ల కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర బాలికలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం దీనమ్మ మాట్లాడుతూ ఈ వయస్సులో ఐరన్ అధికంగా ఉండే కోడిగుడ్లు, ఆకుకూరలు, సి విటమిన్ ఎకువగా ఉండే పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించడంతో పాటు నులిపురుగుల మందులను సకాలంలో తీసుకోవాలన్నారు. మహిళా పోలీస్ రాజకుమారి లలిత, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో బి.పి.సి.ఎల్. కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతపు భూసేకరణను మానుకోవాలని, తక్షణం ఆపుచేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి సిపిఎం కార్యాలయంలో ఎ.పి. రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కావలి మండలం ఆనెమడుగు పంచాయతీలో బలవంత భూసేకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బిపిసిఎల్ కంపెనీకి సదరుగ్రామాలలోని 800 ఎకరాలపైన భూసేకరణ చేయబోతున్నదన్నారు. దానిని ఆ గ్రామాల రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. చాలామంది గీత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వాళ్ళు, రైతులు ఈ గ్రామాలలో నివసిస్తున్నారని తెలిపారు. దానివల్ల ఆ గ్రామాల రైతులు వృత్తిదారులు బతుకుతెరువు బుగ్గిపాలు అవుతుంది కనుక ప్రభుత్వం బిపిసిఎల్ కంపెనీకి సదరు భూములను తీసుకునే ప్రయత్నాన్ని తక్షణం ఆపాలని, ఆ రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర వృత్తిదారులు తీవ్రఆందోళన చేశారని వివరించారు. కావలి ఆర్‌డిఒ ఆఫీస్ వద్ద, గ్రామసభల్లోనూ, కలెక్టర్ వద్ద వివిధ రూపాలలో ఆందోళన నిర్వహించారని తెలిపారు. అయినా



మాట్లాడుతున్న ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య

ప్రభుత్వం భూములు తీసుకోవాలని పట్టుదలతో ఉన్నదన్నారు. దాన్ని విరమించుకోవాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సదరు భూములను బలవంతంగా తీసుకునే దానిని మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మధ్యనే రాష్ట్ర కేబినెట్‌లో గుడ్లూరు మండలం రాపూరు గ్రామంలో రైతులు అడిగిన రేటు కాకుండా చాలా స్వల్పంగా పెంచి, తాము పెంచుతున్నామని చెప్పారన్నారు. అది సరైనపని కూడా కాదన్నారు. రైతులు అడిగే 2013 భూ సేకరణ సట్ట ప్రకారం రాయితీలు ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు. కాలుష్యం లేకుండా వాళ్ళు ఉపాధి దెబ్బ తినకుండా, అదేరకంగా వాళ్లకు మంచి గాలి నీళ్లు ఉన్న వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదన్నారు. కానీ 2013 భూ సేకరణ ప్రకారం ఇవ్వాల్సిన నష్టపరిహారం గానీ, వృత్తిదారులకు గానీ, వ్యవసాయ కార్మికులకు గానీ ఇవ్వాల్సిన సదుపాయాలన్నారు. కావలి కాలువ కింద 74వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని, జిల్లా ఇరిగేషన్ బోర్డులో 74వేల ఎకరాలకి నీరు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు కావలి కాలువ చివర వరకు నీళ్లు ఇవ్వలేదన్నారు. కావున సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వ్యవసాయ కార్మికులకు, రైతులు వారి డిమాండ్లను, రైతుల పండించే పంటలకు మద్దతు రేటు, అదే రకంగా నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం, ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు, రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని,రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, స్వామినాధన్ కమిషన్ సిఫారసులు అమలు జరపాలని, అసంఘటిత కార్మికులకు, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వాళ్ళందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, ఎ.పి. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేంజ్ అధికారి ఎస్ పిచ్చిరెడ్డి

అభివృద్ధి కేంద్రంగా కొండూరు చెరువు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కొండమీద కొండూరు చెరువును చిత్తడి నేలల సంరక్షణ, అభివృద్ధి కేంద్రంగా గుర్తించిందని, ఆత్మకూరు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.పిచ్చిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానికి అనుగుణంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు కొండమీద కొండూరులో ప్రజాభిప్రాయ సేకరణ ప్రత్యేక సమావేశం, గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తుల సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో గ్రామానికి అభివృద్ధి, పర్యాటకంగా కూడా అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మురళి, స్థానిక నాయకులు కోకంటి సుధాకర్, యల్లారెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.పిచ్చిరెడ్డి, ఫారెస్ట్ బీట్ అధికారులు పెంచలయ్య, దొరసానమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎం.మహబూబ్ భాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

గిరిజనులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం సిపిఎం గిరిజన శాఖ ఆధ్వర్యంలో గిరిజన కాలనీలో ఇంటింటి తిరిగి రేషన్ కార్డులు లేవనివారు, పెన్షన్లు రానివారు ఎంత మంది ఉన్నారో సర్వే చేసి గుర్తించినట్లు, వారికి అంత్యోదయ రేషన్ కార్డులను మంజూరు చేయాలని సర్వే చేసిన వివరాలను శుక్రవారం తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ మండలంలోని గిరిజన కాలనీలో ఉండే చల్ల గిరిజనులు భిక్షాటన చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్నారన్నారు. సమాజంలో వెనుకబడిన ఉన్న చల్ల గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చల్ల గిరిజనులు అందరికి 35కేజీల బియ్యం ఇచ్చే అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేసి ఇవ్వాలన్నారు. ఈ సమస్యపై స్పందించిన తహశీల్దార్ రేషన్ కార్డులు ఉన్న చల్ల గిరిజనులందరికీ అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా అన్నారు. అలగే గిరిజన కాలనీలో చాలా మందికి రేషన్ కార్డులో పిల్లల పేర్లు నమోదు చేసుకొనేవారు, కొత్తగా పెళ్లి అయిన వారికి రేషన్ కార్డులు మంజూరు అలాగే పెన్షన్లు రానివారు ఉన్నారని వారి సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్, నారాయణ, చౌడయ్య, సూరయ్య పాల్గొన్నారు.



సిఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఒసి వైశ్య'ను ఆర్యవైశ్యగా మార్చండి..

ప్రజాశక్తి-కావలి : గవర్నమెంటు వారు విధివిదానాల ప్రకారం రాష్ట్రంలో ఇంతకుముందు జరిగిన సర్వేలు / కులగణనలను బట్టి ఉన్న ఆర్య వైశ్యులను వైశ్య / శెట్టి / గుప్త / కోమటి లాగా వివిధ వర్గాల వారుగా విభజించి చూపడం వల్ల రాష్ట్రంలో గవర్నమెంటు వారునిర్వహించే అన్‌లైన్ వెబ్ సైట్‌లలో, యాప్లలో కూడా ఆర్య, వైశ్యులను వివిధ వర్గాలుగా చూపించడం జరుగుతోంది. ముఖ్యంగా మండల రెవెన్యూ అధికారులు ఇచ్చే కుల ధృవీకరణ పత్రాలలో కూడా "ఒ.సి. వైశ్య" అని మాత్రమే వస్తుందని, అందువల్ల ఆర్యవైశ్య వర్గాలవారు ఒకవిధమైన తికమకకు గురవుతున్నారు. కావున గవర్నమెంటు వారి ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం ఉన్నవారిని, భవిష్యత్తులో జరగ బోయే "కులగణన" విషయంలోగానీ యాప్లలో గానీ, ఆన్‌లైన్ సైట్లలోగానీ ఒకే వర్గంగా అదీ "ఆర్య వైశ్య" అనే విధంగానే ఉండేటట్లు చూడాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, మిత్రబృందం శుక్రవారం విన్నవించుకున్నారు. కార్యక్రమంలో కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, డాక్టర్ పాదర్తి నాగరాజు, పల్లెపోతుల వెంకటేశ్వర్లు, పలువురు ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. తప్పకుండా పరిశీలిస్తామని చంద్రబాబు తెలిపినట్లు తెలియజేశారు.

18న జెవివి మండల మహాసభ

ప్రజాశక్తి-మర్రిపాడు



స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మే 18న జనవిజ్ఞాన వేదిక మండల మహాసభ జరుగుతుందని జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ జి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె.శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చక్రపాణి హాజరవుతారన్నారు. ఈ మహాసభలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండల నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. మండలంలోని జనవిజ్ఞాన వేదిక సభ్యులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

మెట్ట ప్రాంతాల్లో పండిస్తున్న పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతులను ఆదుకోవాలని కావలి రైతు సంఘాల సమైక్య కావలి డివిజన్ కన్వీనర్ మాలకొండా రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఏడాది 140 మిలియన్ల కిలోల పొగాకు పంట సాగుకు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిందని తెలిపారు కానీ ఆరుగాలం కష్టపడి ఖర్చులు పెరిగి సాగుచేసిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని ఆవేదన చెందారు. కిలోకు రూ.300 ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కృషి చేయాలని కోరుతున్నామన్నారు. పొగాకు బోర్డు ప్రేక్షకపాత్ర వహించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరుగాలం కష్టపడి, మెట్ట పొలాల్లో పొగాకు పంటను పండించిన రైతులకు ఖర్చులు రాక ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి



మాట్లాడుతున్న ఎం.మాలకొండారెడ్డి

పెడుతున్న పొగాకు రైతులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పొగాకు రైతులను ఆదుకునే విధంగా పొగాకు బోర్డు ఆయా ప్రయివేటు కంపెనీల వాళ్ళతో చర్చించి, కిలో రూ.300 గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేసి, పొగాకు రైతన్నని ఆదుకోవాలని పార్లమెంట్ సభ్యులు ప్రత్యేకంగా కేంద్ర వాణిజ్య మంత్రులతో శాఖతో చర్చించి పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు.

టిడిపి బలోపేతాకి కృషి

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలపై నాయకులతో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ చర్చించారు. ఈ మేరకు శుక్రవారం మండలం కమిటీ సమావేశం టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఎ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వింజమూరు మండలం, గ్రామ నాయకులు హాజరయ్యారు. పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పదవులపై సమీక్షించారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ పదవులు వచ్చేలా ప్రణాళికలు చేయాలని తెలియజేశారు. పార్టీ విధివిధానాలను తెలుసుకొని పాత, కొత్త, కలయికలు ఐకమత్యంతో మెలగాలన్నారు. అందరినీ కలుపుకొని పోతూ పార్టీని ముందుకు నడిపించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోనికి తీసుకుపోవాలని తెలియజేశారు. అనంతరం వింజమూరు మండల కమిటీ పేర్లను నమోదు చేసుకున్నారు. అందరి ఆమోదంతోనే కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంఎల్ఎ



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, కె.శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, దాట్ల కృష్ణారెడ్డి, వసంత రావు, నూతలపాటి జయలక్ష్మి, గాలి రామ్మోహన్ నాయుడు, ఎస్‌కె ఖాజావలి, ఎస్‌కె బాదుల్లా, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.



బార్ అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి కోవూరు

కోవూరులోని కోర్టు ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ రూ మ్లో శుక్రవారం బార్ అసోసియేషన్‌కు సంబంధించి ప్రధాన కార్యదర్శి పదవికి గానూ ఎన్నిక అనివార్యమైంది. ఈ పదవికి న్యాయవాదులు చంద్రమోహన్, బాబులు పోటీ పడ్డారు. మొత్తం 38 ఓట్లు ఉండగా38 ఓట్లు పోల్ అయ్యాయని ఎన్నికల అధికారి తిరుమలేష్ తెలిపారు. ఈ మేరకు కౌంటింగ్ నిర్వహించగా చంద్రమోహన్‌కు 26 ఓట్లు, బాబుకు 12 ఓట్లు రావడం జరిగింది. దాంతో చంద్రమోహన్ గెలిచినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఏపీపీ గాదిరాజు భాస్కర్, సీనియర్ న్యాయవాది కృష్ణ, తదితరులు ఉన్నారు.

ప్రజల చేతుల్లోనే ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన వాట్సాప్ మనమిత్ర సేవలు ప్రజల చేతుల్లోనే ప్రభుత్వ సేవలు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం మనమిత్ర వాట్సాప్ సేవల కోసం టోల్ ఫ్రీనెంబర్ యాప్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనమిత్ర వాట్సాప్ సేవలు సెల్‌ఫోన్ ద్వారానే పొందవచ్చని, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు తమ పనులను ఆపుకొని తిరగకుండా ఇంట్లోనే సెల్‌ఫోన్ ద్వారా మనకు కావాల్సిన సర్టిఫికెట్లను ముందే అవకాశాన్ని అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తికి ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

మతిస్థిమితం లేక బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో నడవలేని స్థితిలో ఉన్న పెద్దాయనను స్థానికుల సహాయంతో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రం కేంద్రం డైరక్టర్ సింహాద్రి, భవాని ఆదరించి హక్కున చేర్చుకొని తన వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా కట్టిపల్లి డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ పెద్దాయను వివరాలు అడగగా తన పేరు షేక్ ఇమామ్ సాహెబ్ బార్యపేరు అబ్జల్ బీ అని, మాది వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామం అని చెబుతున్నాడని తెలిపారు. తన వారుకి వివరాలు తెలియజేసి తన కుటుంబ సభ్యులను కలిపేందుకు ప్రతిఒక్కరూ మానవత్వంతో తోచిన విధంగా సహాయపడాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దాయన ఆరోగ్యం కుదుటపడిందని, వైద్య పరీక్షలు చేయించమని, సపర్యలు చేస్తున్నామని త్వరలో కుటుంబసభ్యులను కలుపుతామని తెలిపారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వయస్సుతో సంబంధం లేకుండా అనేక మంది ఫ్లోరోసిస్‌తో అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ సమస్యను నియంత్రణలో పెట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా వైద్యపరీక్షలు చేయిస్తుందని, ప్రతిఒక్కరూ ఫ్లోరోసిస్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఫ్లోరోసిస్ కన్సెల్టెంట్ డాక్టర్ దివ్య పేర్కొన్నారు. మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేపూరు గ్రామంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందుగా గ్రామంలో ఫ్లోరైడ్ బాధితులను పరామర్శించి వారికి తగు సూచనలు అందజేశారు. డాక్టర్ దివ్య మాట్లాడుతూ ఫ్లోరోసిస్ సమస్యను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వచ్చే అనారోగ్య సమస్యలను పూర్తిగా కట్టడి చేయవచ్చని, ఫ్లోరిసిస్ మహమ్మారిని కట్టడి చేయడమే



మాట్లాడుతున్న డాక్టర్ దివ్య

ధ్యేయంగా జరుగుతున్న స్క్రీనింగ్ పరీక్షలను ప్రతిఒక్కరూ వినియోగించుకొని, వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ షేక్.సైదా, ఎఎన్ఎం ఎం.పద్మమ్మ, ఆశాకార్యకర్త డి.అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగం ఫలించేనా..!

- వలస వ్యక్తులకు అందలం
- నిరాశలో తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం మండల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన ప్రక్రియ కార్యకర్తలకు నిరాశకు గురిచేసింది. మండల టిడిపికి విధేయులుగా ఉంటూ కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను, నాయకులను కాదని వలస వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల బహిరంగంగా విమర్శలు వస్తున్నాయి. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయ అవకాశాలపై ఈ అధ్యక్ష నియామకాల ప్రభావం పడనున్నట్లు సమాచారం. మండలం, పార్టీపై ఏమాత్రం అవగాహన లేని వ్యక్తులు పార్టీ బాధ్యతలు చేపట్టడంపై పలువురు నాయకులు పెదవి విరుస్తున్నారు. రాజకీయ సామాజిక పరిస్థితులపై మండలంలో పూర్తిస్థాయి అవగాహన కలిగిన సీనియర్ రాజకీయ నాయకులుగా చలామణి అవుతున్న యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి ప్రస్తుతం తెలుగుదేశం లోనే కొనసాగుతున్నారు. వీరిద్దరిని పక్కన పెట్టడంతోపాటు అభిప్రాయాలను సైతం పరిగణంలోకి తీసుకోకపోవడం సరికాదని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మండల నాయకులపై శాసన సభ్యురాలకు సదాభిప్రాయం లేని కారణంగా ఇక్కడి నాయకులను ఆమె పక్కన పెట్టడం వారి స్థానంలో పక్క మండలాలకు చెందిన వ్యక్తులకు ఇక్కడి పెత్తనం అప్పజెప్పడం సైతం కార్యకర్తలను నిరాశకు గురుచేస్తుంది. పార్టీకి ఏమాత్రం సంబంధంలేని పార్టీ సభ్యత్వ గుర్తింపు లేని వారిని అందలం ఎక్కించడంపై కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ గౌరవ అధ్యక్ష అనే పదవిని సృష్టించడం హాస్యాస్పదంగా ఉందని తెలుగు తమ్ముళ్ళు విమర్శిస్తున్నారు. తమ అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోకుండా తమను సంప్రదించకుండా కమిటీ అధ్యక్షులు నియామకాలు పార్టీ సాంప్రదాయానికి క్రమశిక్షణకు చేటు తెస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ అని ప్రస్తుతం ఆ కార్యకర్తలకు దిక్కు మొక్కు లేకుండా పోయిందని తమను పట్టించుకునే అమ్మ, అయ్యగార్లే లేకుండా పోయారని కార్యకర్తలు మదన పడుతున్నారు. శాసనసభ్యురాలు చేసిన ఈ ప్రయోగం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంతమాత్రం సత్ఫలితాన్నిస్తుందో చూడాలని పార్టీ నాయకులు భావిస్తుండగా మరోవైపు ఈ అధ్యక్ష ఎన్నికలను చూసి వైసిపి శ్రేణులు లోలోన ఆనందపడుతున్నారు.



విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-సంగం

స్థానిక జెడ్‌పి హైస్కూల్‌లో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషులు, డిప్యూటీ డిఇఒ జానకీ రామ్, ఎంపిడిఒ షాలెట్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు అదే స్ఫూర్తితో ఉండి భవిష్యత్తులో ఇంకా మరెంతో ఉన్నత స్థాయిలో ఉండాలని అభినందించి.. విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, మండల నాయకులు మోహన్, ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం 17 మే 2025

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహ స్వామి జయంతోత్సవ ప్రత్యేక అనుబంధం

VIII Pages ADVT FEATURE

నేడే మాలకొండ స్వామి జయంతి

- ఏర్పాట్లు పూర్తి..
- కెవి సాగర్ బాబు, కార్యనిర్వాహణాధికారి



ప్రజాశక్తి - వలేటివారిపాలెం.

మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నసింహ స్వామి జయంతోత్సవ వేడుకలు నేడు మాలకొండలో ఘనంగా నిర్వహించనున్నారు. స్వామివారి జయంతికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.వి.సాగర్ బాబు స్పష్టం చేశారు. మాలకొండ జయంతి సందర్భంగా దాదాపు 50 వేల మందికి పైగానే భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని అంచనా. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 7 గంటల నుండే భక్తులందరికీ ఉచిత ప్రసాదం అందజేస్తామన్నారు. స్వామి దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉండే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వేసవికాలం కావడంతో మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనిలో భాగంగానే కొండపైన భక్తులు వేసవి తాకిడికి గురికాకుండా సేదతీరేలా చేపల పానీయాలను సిద్ధం చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ స్థలం నుంచి 100 రూపాయల దర్శనం టికెట్లు కౌంటర్ వరకు గాల్వెన్ షెడ్లు నిర్మించినట్లు చెప్పారు. దాతల సహకారం మరువలేనిది. మాలకొండ స్వామి జయంతోత్సవ వేడుకలలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో దాతల సహకారం ఎంతో ఉందని ఈఓ కెవి సాగర్ బాబు కొనియాడారు. జయంతోత్సవం ముందు రోజు శుక్రవారం రాత్రి పలు సాంస్కతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొండ కింద ఇప్పటికే నరసింహ స్వామి భవనంలో 50 గదులు, మాల్యాద్రి భవన్ లో మరో 12 గదులు భక్తుల కోసం సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా దాతల సహ కారంతో మాల కొండలో పలు అభివద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుడు తున్నట్లు ఈఓ సాగర్ బాబు ప్రజాశక్తికి వివరించారు.



కెవి సాగర్ బాబు, కార్యనిర్వాహణాధికారి,

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం- మాలకొండ

తపో భూమి.. మాలకొండ క్షేత్రం.!

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి జయంతి సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం



కొండ కింద ఉన్న మాలకొండ స్వామి ముఖద్వారం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ఎంతోమంది ఋషులు, మునీశ్వరులు మాలకొండ క్షేత్రంలో తపస్సు చేసినట్లుగా శాస్త్రాలు చెబుతుండడంతో మాలకొండ క్షేత్రం తపోభూమిగా పేరు గాంచింది. నేడు మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నసింహ స్వామి జయంతి సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక కథనం. వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె పంచాయతీ పరిధిలోని మాలకొండలో వెలసియున్న మాలకొండ స్వామి జయంతి కార్యక్రమాన్ని దేవస్థానం అధికారులు ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ చతుర్దశి నాడు స్వామి వారి జయంతి వస్తుంది. అయితే ఆ సమీపంలోని శనివారం నాడు జయంతోత్సవాన్ని భక్తుల నడుమ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వారంలో ఒక శనివారం మాత్రమే స్వామి వారి దర్శన భాగ్యం మానవుల కోసం, మిగిలిన 6 రోజులు స్వామివారికి మునీశ్వరుల పూజల కోసం కేటాయించినట్లు స్థలపురాణం చెబుతోంది.

మాలకొండలో స్వామి వారు వెలసిన తీరు..

శ్రీ మహాలక్ష్మి దేవి శ్రీమన్నారాయణ స్వామితో ఒకానొక సందర్భంలో ఇలా అన్నారట. స్వామీ.. భూలోకంలో మానవులకు దివ్య క్షేత్రం అందుబాటులో లేక మోక్షమార్గం తెలియక ఎన్నో బాధలు పడుతున్నారనీ, కలియుగంలో దైవ నామం ద్వారానే వారి సర్వపాపాలు పటాపంచలై ముక్తి మార్గం సులభతరం అవుతుందని అందుకు అవసరమైన దివ్య క్షేత్రాన్ని భూలోకంలో ప్రసాదించమని చెప్పగా అమ్మవారి కోరిక మేరకు స్వామి వారు అందుకు అంగీకరించారట. స్వామివారు వెంటనే తన ఇష్ట సఖి అయిన వనమాలను భూలోకంలో సుందరమైన పర్వతంగా రూపు దాల్చమని ఆజ్ఞాపించగా మాలకొండ ప్రాంతంలో వనమాల ఎంతో ప్రకతి సౌందర్యంగా శ్రీ మాల్యాద్రిగా రూపాంతరం చెందినట్లు చెబుతారు. తదుపరి శ్రీ మాల్యాద్రి స్వామి అమ్మవారితో కలిసి నరసింహస్వామిగా రూపాంతరం చెంది ఒక చేత సుదర్శన చక్రం, మరో చేత శంఖం, ఇంకొక చేయితో శ్రీ మహాలక్ష్మిని కూర్చుండ పెట్టుకుని భక్తులకు అభయం ఇస్తూ మాలకొండలో వెలసినట్లు స్థల పురాణం చెబుతోంది.

భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా మాలకొండ స్వామి.

మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నసింహ స్వామిని మనోనిష్టతో పూజిస్తే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. మాలకొండ స్వామి జయంతి రోజున పూజిస్తే ఫలితం ఇంకా అధికంగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. విజయనగరం ప్రభువు అచ్యుత రాయలు, రెడ్డి రాజులు, చుండి సంస్థానాధీశులు స్వామి వారిని పూజించి పునీతులైనట్లు తెలుస్తోంది. 1613 సంవత్సరంలో చుండి సంస్థానాధీశులు దేవస్థానంలో దీపారాధనలు నిర్వహించడానికి చట్టం చేసినట్లు కూడా ఆధారాలు ఉన్నాయి. క్రీస్తుశకం 1657లో చుండి వంశస్తుడిన మార్తరాజు మాలకొండ రాయుడు ముఖ మండపం, శివాలయం ఇక్కడ నిర్మించినట్లు సమాచారం. 1769 లో వీరి వంశానికి చెందిన అంకపనాయుడు శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పర్వతానికి చుట్టూ ప్రాకారం, కోటగోడ నిర్మించినట్లు శాసనాలు పేర్కొంటున్నాయి. ఇక్కడి నుండి దుర్గా భైరవ కోన (కోటిలింగాల కోన)కు భూగర్భ మార్గం ఉన్నట్లు ప్రచారం ఉంది. ప్రకతి రమణీయతకు నెలవైన మాలకొండ ఏకశిలపై నిర్మితమవడం విశేషం. ఇక్కడ కొండలు, గొడుగు బండలు, లెక్కకు మించిన కోనేరులు ఉండేవట. ఈ క్షేత్రంలో సుమారు 108 పుణ్య తీర్థాలున్నట్లు పూర్వీకుల కథనం. వాటిలో నసింహ తీర్థం, వరుణ తీర్థం, కపిల తీర్థం, అగస్త్య తీర్థం, శంకర తీర్థం, ఇంద్ర తీర్థం, జ్యోతి తీర్థం ప్రసిద్ధమైనవిగా చెబుతారు. ఇక్కడే శ్రీ మహాలక్ష్మి దేవి స్నానమాచరించిన కొలను కూడా ఉంది. దీనిని లక్ష్మీ పుష్కరిణిగా పేర్కొంటారు. ఇక్కడ లక్ష్మీదేవిని పూజిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుందని పర్యాటకుల విశ్వాసం. మాలకొండలో శ్రీమన్నారాయణుడు నసింహస్వామి రూపంలో అవతరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ ఒకే బండరాయి కింద విశాలమైన గహ ఉంది. గుహ లోయలో లక్ష్మీ నసింహస్వామి ఆలయం నెలకొల్పడం విశేషం. పూర్వం ఇక్కడ మామిడి, ఖర్జూరం, పనస, కొబ్బరి, తీయమామిడి వంటి ఫలవక్షాలతో పాటు అశోక, సంపంగి, పొగడ వంటి పుష్ప జాతులు కూడా ఉండేవట. సింహాలు, పులులు, ఎలుగుబంటులు, జింకల వంటి వన్య మగాలు సైతం సంచరించినట్లు ఆధారాలు ఉన్నాయి. కొండపై ధగ ధగ మెరిసే బండలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి. యురేనియం, మైకా వంటి ఖనిజ నిక్షేపాలున్నట్లు కూడా పలువురు భావిస్తారు. 1978 వ సంవత్సరంలో అటామిక్ ఎనర్జీ కమిషనర్ ఈ ప్రాంతంలో పర్యటించి ఖనిజ నిక్షేపాలపై నెల రోజుల పాటు పరిశోధన నిర్వహించినట్లు చెబుతారు. మాలకొండలో ప్రకతి సౌందర్యానికి కొదువలేదు. పెద్ద పెద్ద బండలు, ఆ బండల మధ్య పచ్చని చెట్లు. చిన్న ఆధారంతో నిలిచిన పెద్ద గొడుగు బండ.. చూస్తే గాని ఆ తనివి తీరదు. ఆలయ ప్రాంగణంలో ప్రాచీనమైన గుహలు.. గుహల మధ్యలో శివాలయం దానికి దిగువన పార్వతీ దేవి ఆలయాలను నెలకొల్పారు.

లక్ష్మక్క పేట ప్రత్యేకత.!

శ్రీ మాల్యాద్రి శిఖరంపై లక్ష్మీదేవి ఆలయాన్ని నిర్మించారు. దీనిని లక్ష్మక్క పేటగా పిలుస్తారు. మాలకొండ క్షేత్రాన్ని ఈ ప్రాంత వాసులతోపాటు నెల్లూరు, కడప, కర్నూలు జిల్లా వాసులు ఇష్ట దైవంగా కొలుస్తారు.



ఒక్క మనిషి మాత్రమే
లక్ష్మక్కపేటకు వెళ్లగలిగే బండరాయి దారి

అందువల్ల ఈ ప్రాంతంలో ఎక్కువమంది మాల్యాద్రి, మాలకొండయ్య, లక్ష్మయ్య లక్ష్మక్క వంటి పేర్లు పెట్టుకుంటారు. వివాహం అయిన నవ దంపతులు ఆలయ దర్శనం చేసుకుంటే సంతానం కలుగుతుందనే ప్రచారం ఉంది. లక్ష్మక్కపేటకు ఓ చరిత్ర ఉంది. నరసింహస్వామి శ్రీ మహాలక్ష్మి దేవితో మాలకొండలో పర్యటించే సమయంలో స్వామి వారు ఒంటరిగా వేటకు వెళ్లారట. స్వామి వారు అక్కడ ఓ చెంచు వనితను వరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇది తెలిసిన లక్ష్మీ అమ్మవారు కోపోద్రిక్తులై అలక బూని కొండ ఎక్కి పైకి వెళ్తుండగా అక్కడ అడ్డుగా ఉన్న పెద్ద బండ రెండుగా చీలి అమ్మవారికి దారి ఇచ్చిందట. మాలకొండ లో శ్రీ మాల్యాద్రి లక్ష్మి నసింహ స్వామిని దర్శించిన భక్తులు అక్కడ నుండి లక్ష్మీ అమ్మవారి దగ్గరకు ఈ దారి గుండానే వెళతారు. ఒక మనిషి మాత్రమే వెళ్ళగలిగే బండరాయి నడుమ దారిలో ఎంతటి స్థూలకాయులైనా సునాయాసంగా నడవడం ఈ బండరాయి దారి ప్రత్యేకత.

ఒక్క శనివారమే పూజలు..

ఎక్కడ ఏ దేవాలయాలలో లేనివిధంగా మాలకొండలో శనివారం ఒక్కరోజు మాత్రమే భక్తుల దర్శనానికి అవకాశం ఉంది. మిగిలిన 6 రోజులు ఆలయం తలుపులు మూసివేసి ఉంచుతారు. ఈ సమయంలో కొండపైన ఎంతో నిర్మానుష్యంగా ఉంటుంది. అటవీ ప్రదేశం కావడంతో జంతువులు కూడా ఇక్కడ తిరుగుతుంటాయని చెబుతారు. ఈ సమయంలో మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనసింహస్వామిని మునీశ్వరులు, దేవతలు పూజిస్తుంటారని ప్రతీక. అగస్త్య మహాముని మాలకొండలో తపస్సు చేస్తూ వారంలో ఆరు రోజులు దేవతలు, మునీశ్వరుల పూజకు, ఒక శనివారం మాత్రం మానవుల దర్శనం కోసమని స్వామివారికి విజ్ఞప్తి చేయగా అప్పటినుండి ఈ ఆచారం అమలులోకి వచ్చినట్లు చెబుతారు. శనివారం కాకుండా విడిరోజుల్లో అప్పట్లో మాలకొండలో దేవాలయ అభివద్ధి పనులు చేసే కొందరు యువకులు లోపల ఏమి జరుగుతుందో అనే కుతూహలంతో శ్రీ మాల్యాద్రి స్వామి వారి గర్భగుడి వరకూ వెళ్లగా అక్కడ వచ్చిన ప్రతిధ్వనులను విని వారు వెనుకకు పరుగులు తీసినట్లు ప్రత్యక్ష ఆధారాలున్నాయి. స్వామి వారి గర్భగుడి నుండి విపరీతమైన ప్రతిధ్వనులతో ఓం నమో నారసింహాయ నమః అనే ఓంకార నాదం అక్కడ పూజించే మునీశ్వరులు, దేవతల నుండి పెద్ద పెద్ద శబ్దాలతో వస్తున్నట్లు అక్కడకు వెళ్లి వచ్చిన ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

మాలకొండ క్షేత్రానికి పలు రహస్య మార్గాలు

మాలకొండ క్షేత్రానికి కొండల నడుమ గుహల నుండి ఐదు మార్గాలు ఉన్నట్లు తెలుస్తోంది. తూర్పు వైపున లింగసముద్రం నుండి, దక్షిణం వైపు మొగిలిచర్ల నుండి, పడమర వైపు బోడవాడ నుండి, ఉత్తరం వైపు చుండి ప్రాంతం నుండి మార్గాలున్నట్లు చెబుతారు. కాగా చుండి ప్రాంతం వైపు నుండి వచ్చేటప్పుడు పార్వతి ఆలయం, శివాలయం మీదుగా మరో మార్గం ఉన్నట్లు తెలుస్తోంది. సింధు కటకాన్ని పాలించిన గణపతి రాజు ఈ త్రోవలను ఏర్పాటు చేసినట్లు శాసనాలలో ఉంది. పూర్వం నిర్మించిన సోపాన మార్గం శిథిలమవగా 1926-27లో మద్దాళి శ్రీరాములు శ్రేష్టి, కాకుమాని అంబయ్య శ్రేష్టి వీటిని పునర్నిర్మించినట్లు సమాచారం. బ్రిటిష్ పాలనలో ఈ ప్రాంతాన్ని అటవీశాఖ స్వాధీన పరుచుకున్నట్లు చెబుతారు. 1969లో ఆలయక్రతువులు నిర్వహించేందుకు అప్పటి చైర్మన్ పవని శ్రీధర్ రావు చొరవతో 433.40 ఎకరాల భూమిని దేవస్థానానికి చెందాలని రెవిన్యూ యంత్రాంగంతో మంతనాలు జరిపారట. దీంతో 1977 జనవరి 22వ తేదీన ఆ భూములను దేవస్థానానికి కేటాయిస్తున్నట్లు అగ్రిమెంట్ లో పొందుపరిచారు. 1979లో అప్పటి జిల్లా కలెక్టర్ టిఆర్ ప్రసాద్ ప్రధాన రహదారి నుంచి కొండపైకి ఆర్ అండ్ బీ రోడ్డును నిర్మించేందుకు కషి చేశారు. అప్పట్లో ఈ రోడ్డు నిర్మాణానికి కేవలం 1876/- రూపాయలు మాత్రమే వ్యయం జరిగినట్లు గణాంకాలున్నాయి. 1994వ సంవత్సరంలో దీనిని ఆర్ అండ్ బి శాఖ పరిధిలోకి చేర్చి ఘాట్ రోడ్డుగా అభివద్ధి చేశారు. ప్రతి శనివారం కందుకూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు అదనంగా తిప్పుతుంటారు. ఒంగోలు నుండి నేరుగా మాలకొండకు వచ్చేందుకు ఒంగోలు - పామూరు సర్వీసులు నిత్యం అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా నెల్లూరు, కావలి, పామూరు తదితర మార్గాల నుండి మాలకొండకు వచ్చే వీలుంది. వేసవి కాలంలోనూ,, పెళ్లిల సీజన్లలో ఆలయంలో రద్దీ అధికంగా ఉంటుంది. మొక్కుబడులతో పాటు నిలువు దోపిడీ వంటి ఆచారాలు కొనసాగుతున్నాయి. సాధారణ దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం అమలులో ఉంది. ఏదేమైనా జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న మాలకొండ క్షేత్రాన్ని అందరూ సందర్శించవచ్చు.



కోనేరులో స్నానం చేస్తున్న భక్తులు



మాలకొండ స్వామి భక్తులు నడిచి వెళ్లే మెట్ల మార్గం


లడ్డూ నాణ్యతకు తిలోదకం..

పూర్వ వైభవం కోల్పోతున్న లడ్డూ ప్రసాదం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మాలకొండ స్వామి మహాప్రసాదంగా భావించే లడ్డు తయారీలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి భక్తులను మోసగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. లడ్డు తయారీకి వినియోగించే పదార్థాలు కూడా సమపాళ్లలో వాడడం లేదన్న విమర్శలున్నాయి. లడ్డూ రుచిలో కూడా గతంతో పోలిస్తే చాలా వ్యత్యాసం ఉందన్నది ఎవరూ కాదనలేని సత్యం. ఎంతో పవిత్రమైన స్వామివారి లడ్డు ప్రసాదం తయారీలో శుచిగా ఉండడం లేదన్న ఆరోపణలున్నాయి. 80 గ్రాములు ఉండాల్సిన లడ్డూ తూకం కేవలం 70 గ్రాములు, అంతకన్నా తక్కువ కూడా ఉంటుందని భక్తులనుండి ఫిర్యాదులు వస్తున్నాయి. మాలకొండస్వామి మహా ప్రసాదంగా భావించే లడ్డును కొంతమంది భక్తులు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. అయితే ఆ ప్రసాదం రెండు రోజులు నిల్వ ఉంటే చాలు.. చాలా గట్టిగా అయిపోయి రుచిలో కూడా చాలా తేడా ఉంటూ లడ్డు నాణ్యతను కోల్పోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. లడ్డూ తయారీ నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ మరింత ఎక్కువగా ఉండాలని భక్తులు సూచిస్తున్నారు.
















ప్రజాస్వామ్యం అపహాస్యం.. మాలకొండలో రాజకీయం చేయొద్దు..

- జెడ్‌పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు



ప్రజాశక్తి - వలేటివారిపాలెం

పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, మాలకొండలో రాజకీయాలు చేయొద్దని వలేటివారిపాలెం జెడ్‌పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు సూచించారు. పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలను మెరుగు పరచాల్సింది పోయి ఉన్న సౌకర్యాలను కూడా భక్తులకు అందకుండా చేస్తున్నారన్నారు. మాలకొండలో షాపుల టెండర్ల విషయంలో ఎంఎల్‌ఎ అనుచరులు అలజడి సృష్టించి పాత టెండర్ దారులను టెండర్లకు రాకుండా భయభ్రాంతులకు గురిచేయడం చూస్తే తామేమి చేసినా అడిగేవారు లేరన్న బరితెగింపు ధోరణి వారిలో కనిపిస్తోందన్నారు. షాపుల టెండర్లకు పాత వ్యక్తులను రానీయకుండా చేయడం వారి స్వార్ధానికి పరాకాష్టగా అభివర్ణించారు. పాత వ్యక్తులు టెండర్లలో పాల్గొంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సాక్షాత్తు నియోజకవర్గ ప్రజాప్రతినిధే హెచ్చరించడం చూస్తే మనం అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంస్కృతి మాలకొండలో గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. అదేవిధంగా మాలకొండలో పనిచేస్తున్న పాత సిబ్బందిని అన్యాయంగా తొలగించి తమకు ఇష్టం వచ్చిన వారిని పవిత్ర దేవస్థానంలో నియమించడం సరికాదన్నారు. గతంలో ఉన్న సిబ్బంది కంటే అదనంగా సిబ్బందిని నియమించి స్వామివారి ఆదాయాన్ని తమ అనుచరులకు అప్పనంగా దోచిపెట్టడం వారి కుటిలనీతికి అద్దం పడుతుందని విమర్శించారు. మాలకొండలో రాజకీయాలు మాని భక్తులకు తగిన సౌకర్యాలు మెరుగుపరిచేలా వారి పర్యవేక్షణ ఉండాలని హరిబాబు అధికార పార్టీ నాయకుల తీరును ఎండగట్టారు.

దేవస్థానం వద్ద సిబ్బంది తొలగింపు సరికాదు..

- యాళ్ల శివకుమార్ రెడ్డి, వైసిపి నాయకులు, పోలినేనిచెరువు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం



ఎన్నో ఏళ్లుగా మాలకొండ స్వామిని నమ్ముకుని ఉన్న సిబ్బందిని తొలగించడం సరికాదని పోలినేనిచెరువు వైసీపీ నాయకులు యాళ్ల శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎప్పటినుండో మాలకొండ వద్ద సేవాభావంతో పనిచేస్తున్న సిబ్బంది తొలగింపు అక్రమంగా ఉందన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నియమించిన సిబ్బంది భక్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మాలకొండలో ఎంఎల్‌ఎ వచ్చినప్పుడు మాత్రమే సిబ్బంది స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మనుషులమని తెలియకుండా ఎవరినైనా ఒకసారి మాలకొండకు పంపి చూడండి.. వారి పట్ల సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంటుందో తెలుస్తుందని శివకుమార్ రెడ్డి అధికార పార్టీ నాయకులకు హితవు పలికారు.

చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

- సుండి మాజీ సర్పంచ్ పులిగుంట మాల్యాద్రి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం



కొండపై వెలసి వున్న లక్ష్మక్కపేటకు వెళ్లే మార్గంలో వేసవికాలంలో భక్తులకు అవసరమైన సెలవు పందిళ్ళతో నీడ వసతిని కల్పించాలని సుండి మాజీ సర్పంచ్ పులిగుంట మాల్యాద్రి అధికారులకు విజ్ఞప్తి చేశారు. మెట్ల మార్గంలో నీడ లేకపోవడంతో భక్తులు ఎండకు అల్లాడి పోతున్నారన్నారు. కోట్లాది రూపాయల ఆదాయం ఉన్న దేవాలయంలో కూడా భక్తులకు అవసరమైన వసతులను గుర్తించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భక్తుల ఆదాయం తిరిగి వారి కోసమే ఖర్చు చేసేందుకు అధికారులు మీనమేషాలు లెక్కించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రతి ఏటా వేసవికాలంలో నడిచే భక్తులకు కాళ్లు మండిపోతున్నాయి. వర్షాకాలంలోనూ భక్తులు తడుస్తూ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఆ మార్గంలో మెట్లపై రేకులు అమరిస్తే కొంతమేరకు ఉపశమనం లభిం చినట్లవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా దేవస్థాన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కొండపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందన్నారు. అధిక ధరలకు వస్తువులు అమ్ముతున్నా పట్టించుకునే దిక్కు లేదన్నారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ ప్రగడ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం



మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి పర్యాటక కేంద్రం ఏర్పాటుకు మాలకొండలో అవస రమైన వనరులు ఉన్నాయి. అధికారులు పాలకులు ఆ దిశగా ఆలోచించాలని భక్తులు కోరుతున్నారు. అవసరమైన నిధులు ఖర్చుచేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ ప్రగడ వెంకటేశ్వర్లు తెలిపారు. వారంలో ఒక్క శనివారం మాత్రమే భక్తుల దర్శనార్థం దేవాలయం తెరిచి ఉంటుందని, ఈ దేవాలయానికి రాష్ట్రం నలుమూలల నుండి భక్తులతో పాటు దేశ విదేశాలలో ఉన్నటువంటి భక్తులు కూడా వచ్చి నృసింహస్వామిని దర్శించుకుంటారుఈ క్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారని పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన, కొండలను అందులోనే ప్రత్యేకతను చూపించి భక్తులను ఆకట్టుకునే ప్రయత్నం చేయవచ్చన్నారు. ఆ దిశగా ఆలోచించినట్లయితే దేవాలయ ఆదాయం కూడా భారీగా పెరిగేందుకు అవకాశాలు ఉన్నట్లు వివరించారు.

మాలకొండ దర్శనం మహాభాగ్యమే..

- మాజీ సర్పంచ్ వరికుటి సంజీవరెడ్డి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం



మాల కొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని దర్శించడం మహాభాగ్యంగా భావించాలని చిన్నమ్మ పాలెం మాజీ సర్పంచ్ వరుకూటి సంజీవరెడ్డి చెప్పారు. పశ్చిమ ప్రాంతంలో భక్తులు అధికంగా ఇక్కడకు వస్తుంటారు. ఇక్కడ వారు పేర్లు కూడా మాలకొండయ్య లక్ష్మమ్మ వంటివి ఎక్కువగా పెట్టుకుంటుంటారు. నా తండ్రి కీర్తిశేషులు స్వర్గీయ వరికుటి నాగిరెడ్డి మాజీ మంత్రి మానుగుంట మహేందర్ రెడ్డి గారి సహకారంతో మాలకొండ పాలకవర్గ కమిటీ చైర్మన్గా రెండేళ్లు దిగ్విజయంగా పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలి

- సుండి సర్పంచ్ ఇరపని సతీష్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండ దేవస్థానంలో భక్తులదృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సుండి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇరపని సతీష్ కోరారు. ఆయన మాట్లాడుతూ వేలాది మంది భక్తులు దైవదర్శనం నిమిత్తం వస్తున్నప్పటికీ కొండపై యాత్రికులు సేద తీరేందుకు వసతిగృహాలు లేకపోవడం శోచనీయమన్నారు. కొండ కింద భాగంలో 28 గదులు మాత్రమే భక్తులకు అందుబాటులో ఉండటంతో వసతులు చాలక సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు చెట్ల కిందనే ఉంటూ దర్శనం ముగించుకొని పొంగళ్ళు కూడా అక్కడే నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు కూడా కుటుంబ సమేతంగా వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనుల విషయంలో కాలయాపన జరగకుండా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



దేవస్థానం అభివృద్ధికి సహకరించాలి

- ఘట్టమనేని చెంచునాయుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు, కూనిపాలెం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దాతలు సహకరించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు ఘట్టమనేని చెంచు నాయుడు సూచించారు. మాలకొండ జయంతి సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మాలకొండ ప్రస్తుతం అభివృద్ధి బాటలోనే ఉందని, అయినప్పటికీ ఇంకా కొన్ని సౌకర్యాలు భక్తుల కోసం మెరుగుపరచాల్సి ఉందని తెలిపారు. ప్రధానంగా కొండ కింద ట్రాఫిక్ సమస్య తో పాటు కొండపైన ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా లక్ష్మక్కపేటకు వెళ్లే దారిని మరింతగా విస్తరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మొత్తంగా మాలకొండ దేవస్థానం అభివృద్ధి సాధించేందుకు దాతలు సహకారం కూడా బాగానే ఉందన్న అభిప్రాయాన్ని చెంచునాయుడు వ్యక్తం చేశారు.



గోశాల పర్యవేక్షణ బాగుంది..



- శనివారపు మాల్యాద్రి రెడ్డి,

టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, పోలినేనిచెరువు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మాలకొండలో గోశాల పట్ల సిబ్బంది పర్యవేక్షణ బాగుందని పోలినేనిచెరువు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శనివారపు మాల్యాద్రి రెడ్డి అభిప్రాయపడ్డారు. గోవుల సంరక్షణ గతం కంటే ప్రస్తుతం బాగా మెరుగుపడిందన్నారు. గోవులకు సకాలంలో అన్ని సేవలను అందిస్తున్న సిబ్బందికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గోవులకు ఏ సమయంలో ఏమి ఇవ్వాలో అన్నింటిని సరైన సమయాలలో చేస్తుండడం అభినందనీయమన్నారు. గోశాలలో షెడ్డుతో పాటు అన్ని గోవులకు సరిపడా కొత్త షెడ్డును కూడా నిర్మించారని చెప్పారు. గోశాల పట్ల అధికారుల పర్యవేక్షణ ఎంతో బాగుందని మల్యాద్రి రెడ్డి కితాబునిచ్చారు.

ప్రతిపాదనలతోనే సరి..!

- రిటర్న్ ఘాట్ రోడ్ నిర్మాణం - అడుగు ముందుకు..ఆరడుగుల వెనక్కు.!



రిటర్న్ ఘాట్ రోడ్డు కోసం మూడు నెలల క్రితమే జంగిల్ క్లియరెన్స్ చేసిన దృశ్యం

ప్రజాశక్తి- వలేటివారిపాలెం

మాలకొండ దేవస్థానం కొండపై నుంచి వాహనాలు కిందకు వచ్చేందుకు రిటర్న్ రోడ్డు నిర్మాణానికి దేవాదాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రిటర్న్ రోడ్డు నిర్మాణం అడుగు ముందుకు పడితే ఆరడుగులు వెనక్కు లాగుతోంది. గత మూడు నెలలకు పైగా ఈ రిటర్న్ రోడ్డు నిర్మాణంపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. ప్రస్తుతం స్వామి దర్శనం కోసం కొండపైకి వెళ్లేందుకు, అలాగే దర్శనం అనంతరం కొండ కిందకు వచ్చేందుకు ఒకటే ఘాట్ రోడ్డు ఉంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఒకే రోడ్డులో అన్ని రకాల వాహనాలు వెళ్లడం, మళ్లీ అదే రోడ్డులో తిరిగి రావడం ద్వారా వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఘాట్ రోడ్డు మలుపులలో ప్రమాదాలు జరిగేవి. ఈ నేపథ్యంలో కొండపైకి వెళ్లేందుకు ప్రస్తుతం ఉన్న రోడ్డును వినియోగిస్తూ కొండ కిందకు తిరిగి వచ్చేందుకు రిటర్న్ ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలు ఆర్ అండ్ బి అధికారులు తమ సర్వేలో రూ.40 కోట్లు ప్రతిపాదించగా, దేవాదాయ శాఖ అధికారుల సర్వేలో రూ.15 నుండి 20 కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రతిపాదనలు పంపడం జరిగింది. అయ్యవారిపల్లె నుండి మాలకొండకు వచ్చే రహదారి ప్రారంభంలో ఉన్న దేవస్థానం టోల్ గేట్ ముఖద్వారం కుడి వైపు నుండి కొండపైకి రెండు కిలోమీటర్ల మేర రిటర్న్ రోడ్డు నిర్మాణానికి దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు శ్రీకారం చుట్టారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా పూర్తి చేశారు. ఇంజినీరింగ్ అధికారుల సర్వేలో ఈ దారి సాధ్యం కాదని తేల్చారు. దారి మధ్యలో వర్షం పడినప్పుడు 5 చోట్ల ఏర్లు రావడంతో పాటు, దారి మధ్యలో పెద్ద బండరాయి అడ్డుగా ఉందని చెప్పారు. బండరాయిని పగులగొట్టాలన్నా సాధ్యం కాదన్నారు. అదేవిధంగా దారి మధ్యలో ఏర్లు వచ్చే 5 చోట్ల బ్రిడ్జిలు నిర్మించాలంటే రూ.50 కోట్లు కూడా చాలవని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రతిపాదిత దారి కాకుండా ప్రత్యామ్నాయం చూడాలని, దీనికోసం దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ మాలకొండకు మరోసారి పరిశీలనకు వస్తారన్నారు. ఆయన సూచనల మేరకు ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుడతామని దేవస్థానం అధికారులు పేర్కొన్నారు.



ప్రస్తుతం కొండపైకి వెళ్లే మలుపులతో ఉన్న ఘాట్‌రోడ్డు



రాకపోకలకు ఒకే దారి కావడంతో ప్రమాదాలు ఏదురయ్యే అవకాశం

భూములున్నా.. ఆదాయం సున్నా.!

- దేవస్థానం భూముల ఆదాయానికి గండి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండ దేవస్థానంలో స్వామివారికి పేరుకే భూములు ఉన్నప్పటికీ వాటి ద్వారా వచ్చే ఆదాయం మాత్రం నామమాత్రం గానే ఉంది. దేవస్థానానికి రెవెన్యూ, అటవీ శాఖల ద్వారా దాదాపు 564 ఎకరాల భూములున్నాయి. అటవీ శాఖ ద్వారా 436 ఎకరాల భూములు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూములను మాలకొండ దేవస్థానానికి అటవీ శాఖ గతంలోనే స్వాధీనం చేసింది. వీటి ద్వారా లభించే ఆదాయంపై దేవస్థానానికి ఎలాంటి హక్కు లేదని అధికారులు వాదిస్తున్నారు. దేవస్థానం అభివృద్ధిని విస్తరించే క్రమంలో భవన నిర్మాణాలకు మాత్రమే ఈ భూములను వినియోగించుకోవాలే గానీ సదరు భూముల ద్వారా లభించే సంపదపై తమకు ఎలాంటి హక్కు లేదని అటవీ చట్టం చెబుతున్నట్లు దేవస్థానం అధికారి ఒకరు ప్రజాశక్తికి వివరించారు.



కొండప్రాంతంలో విస్తరించి ఉన్న దేవస్థానం భూములు

సాగు భూముల ద్వారా నామమాత్రపు ఆదాయం :-

దేవస్థానం పరిధిలో అటవీ భూములు కాకుండా సాగు భూములు కూడా 128 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు మాలకొండ పరిసర ప్రాంతాలలోని చుండి, అయ్యవారిపల్లె, లింగసముద్రం, విశ్వనాధపురం, మొగిలిచర్ల, నారసింహాపురం, రేణిమడుగు, మారెళ్ల, ముద్దపాడు, రా చెరువు రాజుపాలెం తదితర గ్రామాలలో ఈ భూములు విస్తరించి ఉన్నాయి. ఈ భూముల నుండి మూడేళ్ల కొకసారి నిర్వహించే కౌలు వేలం పాటల ద్వారా నామమాత్రపు ఆదాయంమాత్రామే స్వామి వారికి లభిస్తోంది. దేవస్థానం పరిధిలోని 128 ఎకరాల భూములకు ఇటీవల నిర్వహించిన కౌలు వేలం పాటల ద్వారా కేవలం రూ 2.33 లక్షలు ఆదాయం మాత్రమే లభించడం గమనార్హం. ప్రస్తుతం ఎక్కడో మారుమూల ప్రాంతాలలోని భూములు కూడా ?10 వేలకు తక్కువ కౌలుకు భూములు దొరకడం లేదు. దేవస్థానం ఆదాయం.. తిలాపాపం... తలా పిడికెడు. అన్న చందంగా భూముల ఆదాయం గమనిస్తే సంవత్సరానికి ఎకరా భూమికి కేవలం 600 రూపాయలు కూడా మించి రాని పరిస్థితి నెలకొంది. అధికారులు దష్టిసారించి దేవస్థానం భూముల కౌలు వేలం పాటలలో నెలకొన్న మతలబును పరిశీలించి భూముల కౌలు వేలం పాటలను పోటీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించి దేవస్థానం ఆదాయానికి గండి పడకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అన్న ప్రసాదంలో నాణ్యత కరువు.!

ప్రజాశక్తి - వలేటివారిపాలెం



మాలకొండకు వచ్చే భక్తులు స్వామి దర్శనం అయిన వెంటనే అన్న ప్రసాదం కోసం వెళుతుంటారు. దాతల సహకారం బాగానే ఉన్నప్పటికీ అన్న ప్రసాదం నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ లోప భూయిష్టంగా ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దేవస్థానంలో మితిమీరిన రాజకీయ జోక్యం కూడా దాని కి కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. అన్న ప్రసాదం వంటకాలలో నాణ్యతా లోపం కూడా స్పష్టంగా కనిపిస్తోందని భోజనానికి వచ్చిన భక్తులు చెబుతున్నారు. ప్రధానంగా అన్నప్రసాదానానికి వినియోగించే బియ్యంతో పాటు నీళ్ల సాంబారును భక్తులకు వడ్డిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అదేవిధంగా అన్నప్రసాదం కోసం తెచ్చే సరుకులు కూడా భారీగా బయటకు తరలిపోతున్నట్లు బలమైన విమర్శలు వినిపిస్తున్నాయి. దానిపైన దేవస్థానం అధికారులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని మాలకొండ అభివృద్ధికి సహకరించే దాతలు సూచిస్తున్నారు. గతంలో అన్న ప్రసాదంలోని ప్రతి వస్తువు నాణ్యతతో పాటు ఎంతో రుచిగా, శు చిగా ఉండేదని భక్తులు గుర్తు చేసుకుంటున్నారు. దానికి ప్రధాన కారణం మాజీ ఎమ్మెల్యే, మాలకొండ స్వామి ప్రియ భక్తుడు మానుగుంట మహీధర్ రెడ్డి నిరంతర పర్యవేక్షణతోనే సాధ్యపడిందని గుర్తు చేసుకుంటూ మాల కొండలో మహీధర్ రెడ్డి సేవలను భక్తులు ఇప్ప టికీ కొనియాడుతున్నారు.



దాతల సహకారం అభినందనీయం

- పోకూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ తాటికొండ మాధవరావు



ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని పోకూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ తాటికొండ మాధవరావు సూచించారు. ప్రతిశనివారం మాలకొండకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా పెరుగుతుండడంతో దానికనుగుణంగా దేవస్థానం వద్ద దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మాలకొండకు వచ్చే భక్తులందరికీ అన్నప్రసాదం భవనంలో నిత్యఅన్నదానం నిర్వహిస్తుంటారని దానికి కూడా భక్తులు వచ్చిన వారు తమ దాతృత్వం చాటుకుంటున్నారన్నారు. అదేవిధంగా మాలకొండ దేవస్థానానికి రాకపోకలు అన్నింటికీ ఒకే రోడ్డు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రిటర్న్ ఘాట్ రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని మాధవరావు పేర్కొన్నారు.


లక్ష్మక్కపేటకు వెళ్లే మార్గంలో కిక్కిరిసిన భక్తులు

లక్ష్మక్క పేటకు వెళ్లే భక్తుల ఇక్కట్లు..

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండలో శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దర్శనం అనంతరం భక్తులు లక్ష్మీ అమ్మవారిని దర్శించేందుకు లక్ష్మక్క పేటకు వెళ్లడం ఆనవాయితీ. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ప్రారంభంలో ఎక్కే మెట్లు నుండి బండరాయి దారి వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకొని వచ్చే భక్తులు, దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు ఒకటే దారి అవడంతో అక్కడ భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. శనివారం రోజున భక్తులు అధికంగా మాలకొండకు వస్తుండడంతో ఇక్కడ సమస్య మరింత జటిలంగా మారింది. ప్రధానంగా మహిళలు, వృద్ధులు, చంటి బిడ్డలను ఎత్తుకొని వచ్చే మహిళా భక్తుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. దీనికి తోడు మెట్లు గోడమీద వానరాల దెబ్బకు భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు. భక్తుల ఇబ్బందులను గమనించి లక్ష్మక్కపేటకు వెళ్లే దారిని విస్తరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.



గో సంరక్షణ అందరి బాధ్యత..!


ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ప్రతి ఒక్కరూ గోవులను రక్షించాలని మాలకొండ దేవస్థానం సిబ్బంది భక్తులకు సూచించారు. గో సంరక్షణ బాధ్యత అందరి పైనా ఉందన్నారు. మాలకొండలో కొండ కింద దేవస్థానం కార్యాలయం వద్ద గోశాల కోసం ప్రత్యేకంగా కొంత స్థలాన్ని కేటాయించి గోవులన్నింటికీ అక్కడ సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గోవులకు అవసరమైన దాణాను ఎప్పటికప్పుడు సేకరించి గో సంరక్షణలో ఎటువంటి సమస్యలు లేకుండా సేవ చేస్తున్నట్లు తెలిపారు. గోవుల సంరక్షణ కోసం ఇద్దరు సిబ్బంది శాశ్వతంగా ఉన్నారన్నారు. వారు నిత్యం గోవుల సేవలోనే ఉంటారని, గోవులు ఎప్పుడైనా అస్వస్థతకు గురైతే వెంటనే సదరు వైద్యులను పిలిపించి వాటి ఆరోగ్యం మెరుగుపడేలా సత్వర చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా గోవులకు ఎండు గడ్డి గతంలో మాదిరిగా పెద్ద పెద్ద పనల గడ్డి లభించడం లేదన్నారు.ప్రస్తుతం మిషన్ ద్వారా కత్తిరించిన ముక్కల గడ్డి మాత్రమే లభిస్తోందన్నారు. పనల గడ్డి ఎక్కడైనా ఉందని తెలిస్తే అక్కడకు వెళ్లి గడ్డిని సేకరించి తెస్తున్నట్లు చెప్పారు. గో సంరక్షణ కోసం సిబ్బంది కైతే ఏమి, దాణా తదితర ఖర్చుల కోసం సంవత్సరానికి దాదాపు రూ.5 లక్షలు దాకా వెచ్చిస్తున్నట్లు దేవస్థానం సీనియర్ నాయకులు బి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

వ్యక్తిగత స్వార్థం పనికిరాదు.. మాలకొండ పవిత్రతను కాపాడాలి

మాజీ మంత్రి మానుగుంట

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:ఎంతో పవిత్రమైన మాలకొండ పుణ్యక్షేత్రం వద్ద వ్యక్తిగత స్వార్థం పనికి రాదని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ఏకపక్ష నిర్ణయాలు మాలకొండలో తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. దేవస్థానం వద్ద షాపుల టెండర్లు బలవంతపు మార్పిడి, సిబ్బంది తొల గింపు, అన్నప్ర సాదం నాణ్యత తదితర అంశాలలో అధికారుల నిర్లక్ష్యం లాంటి అనేక అంశాలు తన దృష్టికి వచ్చా యన్నారు.అధికారం ఉంది కదా అనే దేవస్థానం వద్ద ఇష్టా రీతిగా ప్రవర్తిస్తే ఫలితం స్వీకరించాల్సిందే అని మాజీ మంత్రి మానుగుంట హెచ్చరించారు.



దాతల సహకారం భేష్..!


రోడ్డుపై నీళ్లు చల్లుతున్న ట్యాంకరు



మాగుంట కుటుంబం ఏర్పాటుచేసిన మినీ బస్సు


భక్తులను ముఖద్వారం నుంచి క్యూలైన్ వరకు తరలిస్తున్న ఎలక్ట్రికల్ వాహనం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండలో భక్తుల సౌకర్యాలను ఇంకా మెరుగుపరిచేందుకు దాతలు సహ కరిస్తున్న తీరు ఎంతో అభినందనీయమని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. మాగుంట వాహన సేవలు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబం తరపున మాలకొండకు తమ కంపెనీ నుండి రెండు మినీ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ బస్సులు కొండ కింద నుండి కొండపైకి నిత్యం భక్తులను చేరవేస్తుంటాయి. మాలకొండలో ఉండే ఆటో కార్మికులు మినీ బస్సుల వల్ల కొంత ఉపాధి కోల్పోయినప్పటికీ భక్తులకు మాత్రం మేలే జరిగిందని చెప్పాలి. సుదూర ప్రాంతాల నుండి మాలకొండకు వచ్చే భక్తుల నుండి గతంలో కొండ క్రింద నుండి స్వామి దర్శనం కోసం కొండపైకి వెళ్లాలంటే ఆటో యజమానులు రూ.30 నుండి కొన్ని పరిస్థితుల్లో 50 రూపాయలు కూడా వసూలు చేసేవారు. గత నాలుగేళ్లుగా భక్తులకు ఈ బాధలు తప్పాయనే చెప్పాలి. కొండ క్రింద నుండి కొండపైకి కేవలం 2 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. ఇది మొత్తం ఘాట్ రోడ్డు కావడంతో ఆటో ప్రయాణంలో భద్రత పట్ల కూడా భక్తులు భయాందోళనలకు గురయ్యేవారు. ఈ బస్సులు వచ్చిన తరువాత ప్రయాణికులకు ఘాట్ రోడ్డుపై అభద్రతతో పాటు అదనపు వ్యయ భారం కూడా తప్పినట్లయింది. ఈ మినీ బస్సులలో ప్రతి శనివారం దాదాపు 4 వేల మంది దాకా భక్తులు ప్రయాణిస్తుంటారని అంచనా. నేడు మాలకొండ స్వామి జయంతి సందర్భంగా భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని రెండు మినీ బస్సులకు తోడు మరో రెండు బస్సులను అదనంగా మాలకొండకు పంపాలని మాగుంట కుటుంబం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ బస్సులతో పాటు కొండపైన ముఖ ద్వారం నుండి స్వామి వారి దర్శనం క్యూ లైన్ల వరకు మరో రెండు ఎలక్ట్రికల్ వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ వాహనాలలో వద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, తదితర బాధలతో ఉండే భక్తులను ఎలక్ట్రికల్ వాహనాలు స్వామి దర్శనం వద్దకు నిత్యం చేరవేస్తుంటాయి. మాలకొండ భక్తులకు మినీ బస్సులతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో సౌకర్యంగా ఉంటున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండ వేడిమికి ఉపశమనం. మాలకొండ దర్శనానికి వచ్చే భక్తులు వేసవికాలంలో ఎండ వేడిమికి గురై ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఎండ వేడిమితో స్పృహ కోల్పోయే పరిస్థితి కూడా ఉంది. దేవస్థానం తరపున కొండపైనున్న ముఖద్వారం నుండి స్వామి దర్శనానికి వచ్చే క్యూ లైన్ల వరకు భక్తులకు కాళ్లు కాలకుండా ట్యాంకర్ల ద్వారా దారి పొడవునా నీళ్లు చల్లుతున్నారు. దీనితోపాటు గాల్విన్ షెడ్లలో సేద తీరే భక్తులకు ఎండ వేడిమి ఉపశమనంలో భాగంగా మజ్జిగ, రస్నా, తదితర చల్లటి పానీయాలను దేవస్థానం తరపున అందజేస్తున్నారు. అన్న ప్రసాదం వద్ద భారీ గాలి పంకా..! అన్న ప్రసాద భవనం వద్ద క్యూలైన్లలో భక్తుల సౌకర్యార్థం భారీ గాలి పంకా ను ఏర్పాటు చేశారు. దీనివల్ల అన్న ప్రసాదం కోసం క్యూ లైన్ల లో వేచి ఉండే భక్తులకు కొంతమేర ఉపశమనం కలుగుతోంది.

ట్రాఫిక్ సమస్యపై నిర్లక్ష్యం..


అడ్డదిడ్డంగా పెట్టిన వాహ,నాలు

పోలీసుల తీరుపై భక్తుల ఆగ్రహం.!

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ప్రతి శనివారమూ మాలకొండ దర్శనానికి వచ్చే భక్తులు తొలుత కొండ కింద ఉన్న మాలకొండ స్వామి ముఖ ద్వారం వద్దనే దిగాలి. అక్కడ ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. జాతీయ రహదారి కావడంతో ఈ దారిలో ఇటీవల వాహనాల రద్దీ బాగా పెరిగింది. లారీలు, బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహన దారులు, ఇతర పాదచారులు అందరూ ఈ దారిలోనే ప్రయాణం సాగించాలి. విడి రోజులలో ఇక్కడ పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ శనివారం మాత్రం ట్రాఫిక్ సమస్య చాలా అధికంగా ఉంటోంది. ప్రధానంగా ఇక్కడ ఉండే చిరు వ్యాపారుల వ్యవహార శైలి పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తులను దించేందుకు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు అన్నీ ఇక్కడనే కొంతసేపు ఆగాల్సి ఉంది. ఆ సమయంలో ఇతర వాహనాలు అన్ని అక్కడే నిలబడిపోవడం


బారి కేడ్‌ను దాటి రోడ్డును ఆక్రమించిన వ్యాపారులు

వల్ల సమస్య మరింత జటిలంగా మారుతోంది. జాతీయ రహదారి సిబ్బంది రహదారికి రెండు ప్రక్కల ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేశారు. అక్కడ ఉండే చిరు వ్యాపారులు బారికేడ్ల లోపల ఉండి తమ వ్యాపారం కొనసాగిస్తే సమస్య ఏమి ఉండదు. కానీ వారు జాతీయ రహదారి బారికేడ్లను దాటి దాదాపు 10 నుండి 15 అడుగుల మేర రోడ్డు మీదకు వచ్చి తోపుడు బండ్లు, ఇతర విక్రయ సామాన్లు నడిరోడ్డు మీదనే పెడుతున్నారు. కొందరైతే ఏకంగా బారికేడ్లను దాటి 12 అడుగుల మేర ముందుకు వచ్చి పందిర్లు వేసి నడి రోడ్డుపైనే ఇష్టారాజ్యంగా వ్యాపారాలు సాగిస్తున్నారు. జాతీయ రహదారి రెండువైపులా రోడ్డును దాదాపు 20 అడుగులకు పైగానే ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం పట్ల భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీసుల నిర్లక్ష్యం పనికిరాదు. మాలకొండలో భక్తుల రద్దీని వారి ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని పోలీసులు కొన్ని కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు హితోపదేశం చేస్తున్నారు ప్రతి శనివారం పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసులు చర్యలు ఉండాలని వారు భావిస్తున్నారు కొండ క్రింద మొక్క ద్వారానికి ఎదురుగా జాతీయ రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లోనూ జాతీయ రహదారి బారికేట్లను దాటి ముం దుకు రాకుండా కఠిన చర్యలు చేపడితే తప్ప కొండ క్రింద ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించదు. ఎక్కడైనా భక్తుల ఇబ్బందులను గమనించి పవిత్ర పర్యాటక కేంద్రమైన మాలకొ ండలో భక్తుల ఇబ్బందులను తొలగించేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


మాలకొండలో ఉన్న దేవస్థాన భూములు

దేవస్థానం భూములకు రక్షణ కల్పించాలి.. మాజీ మంత్రి మానుగుంట

ప్రజాశక్తి-వలేటివారిపాలెం


మాజీమంత్రి మానుగుంట

మాలకొండ స్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను సర్వే చేసి సంపూర్ణంగా హద్దులు ఏర్పాటు చేసి స్వామి భూములను పరిరక్షించాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి సూచించారు. మాలకొండలో మొత్తం రెవిన్యూ, అటవీ భూములకు సంబంధించి ఆర్ఎస్ఆర్ దాఖలా భూములు ఒక విధంగా ఉంటే ఎఫ్ఎంబి తేడాలలో దాదాపు 7 వేల ఎకరాలు వ్యత్యాసం ఉందన్నారు. మాలకొండ దేవస్థానం భూముల విస్తీర్ణం 443.20 ఎకరాలు ఉండగా బయట భూములు మరో 123 ఎకరాలు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ భూములలో గతంలో మాలకొండ వాసులకు నివేశన స్థలాల కోసం 2 ఎకరాలు కేటాయించారన్నారు. అదేవిధంగా పాఠశాలకు 0.50 సెంట్లు, టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి మరో 0.50 సెంట్లు భూమిని కేటాయించినట్లు తెలిపారు. దేవస్థానం భూములలో కొన్ని ఆక్రమణలకు గురైనట్లు ఫిర్యాదులు కూడా వచ్చాయన్నారు. దేవస్థానం పరిధిలోని రెవిన్యూ, అటవీ భూములు మొత్తాన్ని సర్వే చేసి దేవస్థానం భూముల వరకు హద్దులు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా ఉంటాయన్న అభిప్రాయాన్ని మహీధర్ రెడ్డి వ్యక్తం చేశారు.


ఆభరణాలకు మెరుగులు దిద్దుతున్న సిబ్బంది

అలంకారానికి ఆభరణాలు సిద్ధం..!

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

ప్రతేడాది మాలకొండ స్వామి జయంతికి రెండు మూడు రోజులు ముందుగా మాలకొండ స్వామి, లక్ష్మీ అమ్మవార్ల ఆభరణాలను సిబ్బంది శుభ్రం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో గత మంగళవారం మాలకొండ స్వామి అర్చకులు అందరూ మాలకొండకు చేరుకుని లాకర్లలో భద్ర పరిచి ఉన్న స్వామి వారి ఆభరణాలను జయంతి రోజున మాలకొండ స్వామికి అలంకరించేందుకు శుభ్రం చేశారు. అదేవిధంగా శుభ్రం చేసిన మాలకొండ స్వామి, లక్ష్మీ అమ్మవార్ల ఆభరణాలు కొత్తవిగా కనిపించడం కోసం సిబ్బంది మెరుగులు దిద్దారు. దేవస్థానం సీనియర్ సహాయకులు బాపట్ల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చక స్వాములు మాగంటి గౌరీ శంకర్, పవని రఘు రామారావు, వి నరసింహాచార్యులు, పచ్చవ శివకష్ణ, రాయసం విజయసింహ, ఎన్ వి ఎస్ శర్మ, మధు మురళి, పప్పు శ్రీకాంత్ తదితరులున్నారు.


ఆభరణాలను శుభ్రం చేస్తున్న అర్చకులు



హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రసిద్ధిగాంచిన నవ నారసింహులలో
జ్వాలా నరసింహస్వామిగా ప్రఖ్యాతిగడించిన
మాలకొండ శ్రీ మాల్యాద్రి
లక్ష్మీనృసింహస్వామి జయంతి
ఉత్సవాలకు విచ్చేయుచున్న
భక్తజనులకు స్వాగత సుమాంజలులు...
శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి గారు
మాజీ మంత్రివర్యులు -కందుకూరు, నెల్లూరు జిల్లా.
ఇరపని సతీష్, సర్పంచ్
చుండి గ్రామం, వలేటివారిపాలెం (మం)



జయంతోత్సవ శుభాకాంక్షలతో..
నమ్మి కొలిచే భక్తులపాలిట ప్రత్యక్ష దైవంగా కీర్తించబడుతున్న
మాలకొండ
శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహ స్వామి
జయంతోత్సవం సందర్భంగా మాలకొండకు విచ్చేయు భక్తజనులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు..
కె.వి.సాగర్ బాబు
డి.సి., కార్యనిర్వహణాధికారి
బాపట్ల
వెంకటేశ్వర రావు
సీనియర్ సహాయకులు
శ్రీ స్వామివారి సేవలో....
మాగంటి గౌరీశంకర్ ఉప ప్రధాన అర్చకులు
పవని రఘు రామారావు ముఖ్య అర్చకులు
పచ్చవ శివకృష్ణ అర్చకులు
రాయసం విజయసింహ అర్చకులు
వి.నరసింహాచార్యులు అర్చకులు
ఎన్.వి.ఎస్.శర్మ అర్చకులు
మధు మురళి వేద పండితులు
పప్పు శ్రీకాంత్ వేద పండితులు
శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం - మాలకొండ
వలేటివారిపాలెం (మం), పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా..



జయంతోత్సవ శుభాకాంక్షలు
కీ॥ శే॥ యాళ్ళ బ్రహ్మా రెడ్డి గారు
నమ్మికొలిచే భక్తుల కోర్కెలు తీరుస్తూ..
నవ నారసింహ క్షేత్రాలలో అరుదైన
క్షేత్రంగా విరాజిల్లుతున్న
మాలకొండ శ్రీ మాల్యాద్రి
లక్ష్మీనృసింహస్వామి జయంతి
ఉత్సవాలకు విచ్చేయుచున్న
భక్తజనులకు స్వాగతం..
యాళ్ళ సామ్రాజ్యం
సర్పంచ్
యాళ్ళ శివకుమార్ రెడ్డి
వైసీపీ నాయకులు
పోలినేనిచెఱువు గ్రామం, వలేటివారిపాలెం మండలం, నెల్లూరు జిల్లా.



స్వాగతం.. సుస్వాగతం
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండలో వెలిసి
భక్తుల ఇష్టదైవంగా విరాజిల్లుతున్న మాలకొండ
శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి వారి
జయంతి సందర్భంగా విచ్చేయు
భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలతో..
శ్రీ & శ్రీమతి
ఇంటూరి భారతి- హరిబాబు
జడ్.పి.టి.సి. సభ్యులు
వై.సి.పి.నాయకులు
బడేవారిపాలెం, వలేటివారిపాలెం(మం), నెల్లూరు జిల్లా



స్వాగత
శుభాకాంక్షలు
ప్రసిద్ధి చెందిన నవ నారసింహులలో శ్రీ జ్వాలా నరసింహ స్వామిగా పేరుగాంచిన
మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి
జయంతోత్సవానికి
విచ్చేయుచున్న భక్తజనులకు స్వాగతాంజలి.. ఆ మాలకొండ స్వామి దివ్య ఆశీస్సులు
భక్తులందరిపై ఉండాలని మనసారా కోరుకుంటూ...
డాక్టర్ గుండవరపు వెంకటేష్, MBBS,M.D.,
General Medicine, SRM University, Chennai,
Diploma in Endocrirology & Diabetology
గుండవరపు నరసింహారావు
గుండవరపు వెంకటశివాజి
శారద నర్సింగ్ హోమ్
త్యాగరాజ స్వామి గుడి పక్కన,
కందుకూరు, నెల్లూరు జిల్లా.
అధినేతలు
శ్రీ వెంకట శివాజీ షూ మార్ట్
హోల్ సేల్ అండ్ రిటైల్ షాప్
మునిసిపల్ ఆఫీస్ పక్కన. కందుకూరు